

సర్వీస్ రోడ్డులోనే ధాన్యం ఎండ బెట్టిన రైతు..

హైదరాబాద్ మహానగరంలో భాగమే అయినప్పటికీ, ఆ గ్రామంలో దాదాపు 600 ఎకరాలకు పైచిలుకు రైతులు వ్యవసాయం సాగు చేస్తూ వరి ధాన్యం పండిస్తున్నారు.. జిల్లాలోనే కాదు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లోనే చివర గ్రామం కూడా.. ఓవైపు ఏడాదికి ఏడాది వ్యవసాయం చేసే రైతులు కనుమరుగు అవుతున్న నేపథ్యంలో, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో భాగమైన దుండిగల్ విలేజ్ రైతులు, తమకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడం వల్లన ధాన్యం నష్టానికి అమ్మాల్సిన దుస్థితి నెలకొన్నదని రైతుల ఆవేదనపై నేటి "పెన్ పవర్" దినపత్రికలో ప్రత్యేక కథనం..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 20:

# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

# ధాన్యం కొనుగోలు కేంద్రం లేక..!

# రైతుల ఇబ్బందులు

### మేడ్చల్ జిల్లా దుండిగల్ విలేజ్‌లో సుమారు 600 ఎకరాలు సాగు రైతులు..

- మహానగరంలో భాగమే అయినప్పటికీ దాదాపు 600 ఎకరాలు వరిసాగు..
- వరి ధాన్యం సాగు చేస్తున్న రైతులకు చివరికి ఆవేదనే మిగిలింది..
- తమ గ్రామంలో మొత్తం నాయకులే ఉన్నా..!ప్రయోజనం సున్నా..! ఓరైతు ఆవేదన.
- ప్రైవేటు మిల్లు నిర్వహకులకు తక్కువ ధరకే వరి ధాన్యం విక్రయాలు..



ఎండిన ధాన్యం బస్తాలలో నింపిన రైతు..



నాగులూరు వెళ్ళేదారిలో, దుండిగల్ పెద్దచెరువు..




దుండిగల్ చిన్నదామెర చెరువు..



దుండిగల్ 'ఓఆర్ఆర్' సర్వీస్ రోడ్డులోనే వరి ధాన్యం ఆర బోసిన రైతు..

దేశంలోనే రైతు పండించిన పంటకు వేరే ఎవరో ధరను నిర్ణయించడం, ఆనవాయితీగా వస్తున్నదే.. అదే సమయంలో దేశానికి వెన్నుముక రైతు, రైతే రాజు, రైతు లేనిదే రాజ్యం లేదు.. అన్న నినాదాలు "వేదికలపై రైతు గొప్పతనం గురించి పొగడ్తలు, ఇవన్నీ వాస్తవంలో రైతులకు దక్కడం లేదని పలువురు ఆవేదన చెందుతున్నారు.. అధికారుల నిర్లక్ష్యంతో, రైతును దోచుకునే దళారి వ్యవస్థ ఇప్పటికీ రాజ్యమేలుతోంది అనడంలో అతిశయోక్తి కాదు.. మరోవైపు వరి ధాన్యం సాగు రైతులను, అటు కేంద్ర ప్రభుత్వ, ఇటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరను ప్రకటించినా కొన్ని ప్రాంతాల్లో ఆచరణలో సాధ్యం కావడం లేదు.. హైదరాబాద్ మహానగరంలో భాగంగా ఉన్న గండిమైసమ్మ-దుండిగల్ మండలం దుండిగల్, నాగులూరు గ్రామాల రైతులకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.. మేడ్చల్ జిల్లాలో 15 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన అధికారులు.. దాదాపు 600 ఎకరాలు వ్యవసాయం చేస్తున్న దుండిగల్ గ్రామానికి కొనుగోలు కేంద్రం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. తమ భూములను రియల్ ఎస్టేట్ వ్యారులకు విక్రయించడానికి చూసే ఈ రోజుల్లో, వరి ధాన్యం పండించే రైతులకు జిల్లా యంత్రాంగం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయక పోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. సుమారు 600 ఎకరాల పైచిలుకు వరిసాగు చేస్తున్న ఆ గ్రామ రైతులు, ధాన్యం తేమ లేకుండా చేసే ప్రయత్నం అత్యంత ప్రమాద కరంగా ఉంది.. దుండిగల్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులోనే ప్రమాదకర పరిస్థితిలో రైతులు వరి ధాన్యం ఆరబోస్తున్నారు.. ఇప్పటికైనా మేడ్చల్ జిల్లా కలెక్టర్ స్పందించి దుండిగల్, నాగులూరు గ్రామ రైతులను ప్రోత్సహించే విధంగా, కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు



దుండిగల్ చిన్నదామెర చెరువు కింద వరి ధాన్యం పంట పొలాలు..

- దుండిగల్ మండలం దుండిగల్-నాగులూరు విలేజ్‌లో రైతులు ఆగ్రహం..
- చిన్నదామెర చెరువు, పెద్ద చెరువు రెండు చారిత్రక చెరువుల నీటితో వరిసాగు..
- ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డులో వరి ధాన్యం ఎండ బెడుతున్న రైతులు..
- ఓ వైపు ప్రభుత్వం చెబుతున్నా సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం..


01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసీఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


# వాళ్ళు సీజ్ చేశారు..!
# వీళ్ళు కేసు పెట్టారు..!



- చివరికి హైడ్రా కమిషనర్‌కు లేఖ కూడా రాశారు..!
- అయినా..! ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు తయారైంది..
- అక్రమ నిర్మాణాలపై చర్యల ఊసేలేదు..! అధికారులకు ఆలోచనే లేదని స్పష్టం..
- నిరాటంకంగా నిర్మాణం పూర్తి చేశారు..! ఇందులో చర్యలేవి ఏసిపి-టిపిఎస్..?
- సమర్ధించుకునే సాకులు కాదు..! విధుల్లో పారదర్శకత కూడా ఉండాలి కాదా..!
- పర్మిషన్ "రివోక్" చేయమని రెవెన్యూ రాసిన లేఖ.! బుట్టదాఖలేనా ఏసిపి..?
- అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే..? "కట్టుకథ" వినిపించడమేనా..?విధుల పారదర్శకత..?
- నిర్మాణ చట్టాలు నిబంధనలు అమలు చేస్తున్నారా..? ఉల్లంఘిస్తున్నారా..?

-4 లో

# బాలికను బెదిరించి లైంగిక దాడి..

### దుండిగల్‌లో ఇద్దరు అరెస్ట్.. పోక్సో కేసు నమోదు..

- ఎమ పేరుతో మైనర్ బాలికను మోసం చేసిన ఎ-1 బెదిరింపులతో లైంగిక దాడి..
- ఎ-2 అదే తరహాలో బాధిత మైనర్ బాలికను లైంగికంగా వేధింపులు..
- ఇద్దరు నిందితులను కోర్టులో హాజరు పరిచి, రిమాండ్‌కి తరలింపు..

-5లో






నిజాంపేట్ రెడ్డీస్ అవెన్యూ కమాన్ వద్ద ప్రభుత్వ భూమి ఆక్రమణతో అక్రమ భవనం.. రెండవ సారి సీల్..




ప్రభుత్వ భూమిలో మార్చి 25న మొదటి సారి, సీల్ వేసిన నిజాంపేట్ టౌన్‌ప్లానింగ్..

- నిరాటంకంగా నిర్మాణం పూర్తి చేశారు..! ఇందులో చర్యలేవి ఏసిపి-టిపిఎస్..?
- సమర్థించుకునే సాకులు కాదు..! విధుల్లో పారదర్శకత కూడా ఉండాలి కాదా..!
- పర్మిషన్ "రివోక్" చేయమని రెవెన్యూ రాసిన లేఖ.! బుట్టదాఖలేనా ఏసిపి..?
- అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే..? "కట్టుకథ" వినిపించడమేనా..?విధుల పారదర్శకత..?
- నిర్మాణ చట్టాలు నిబంధనలు అమలు చేస్తున్నారా..? ఉల్లంఘిస్తున్నారా..?

- నిజాంపేట్ సర్కిల్ అధికారులకు చట్టాలు నిబంధనలు అంటే విలువలేదు కాబోలు..?
- పేపర్‌పైన చర్యలతో సరిపెడుతున్నారు..! భౌతికంగా కూల్చివేతలు ఎప్పుడు..?
- విమర్శల పాలవుతున్న "నిజాంపేట్ సర్కిల్-58 సిఎంసి టౌన్‌ప్లానింగ్ విభాగం..

### బాచుపల్లి చౌరస్తాలో సీజ్ చేసినా..! పూర్తయిన భవనం..

నిజాంపేట్ సర్కిల్-58 సిఎంసి పరిధిలో "పర్మిషన్‌లు" ఉన్నా లేకున్నా నిర్మాణ చట్టాలు నిర్వీర్యం చేస్తున్నది సంబంధిత అధికారులే..! బాచుపల్లి చౌరస్తాలో ఎలాంటి అనుమతుల్లేని ఓ అక్రమ భవనాన్ని అధికారులు సీజ్ చేశారు.. నిజాంపేట్ టౌన్‌ప్లానింగ్ విభాగంలో 'చర్యలంటే' ఒక నోటీసు జారీచేసి సీజ్ చేయడమేనట..! ఆతర్వాత సెటిల్మెంట్‌లతో ఎలాంటి అక్రమ బహుళ అంతస్తులైనా సులభంగా నిర్మించుకోవచ్చట.. బహుశా బాచుపల్లి చౌరస్తాలోని అక్రమ బహుళ అంతస్తులు, రాజీవ్‌గాంధీ ఆకాశహర్మ్యాలు, అధికారులకు ముడుపులు ముట్టాకే పనులు పూర్తి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి..




# వాళ్ళు సీజ్ చేశారు..! వీళ్ళు కేసు పెట్టారు..!








బాచుపల్లి రాజీవ్‌గాంధీ నగర్ పేదల బస్తీలో అనుమతుల్లేని ఆకాశహర్మ్యాలపై 'నో' యాక్షన్..

- అంతా నిజాయితీ పరులే.. పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ కట్టడాలు ఎవరి ఖాతా.?
- నిజాంపేట్ సర్కిల్ సిఎంసి టౌన్‌ప్లానింగ్‌లో చర్యలు తీసుకోకుండా సాకులతో సాయం..?
- సర్వే నెంబర్ 109 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణంపై అధికారుల ఉదాసీనత..
- నోటీసులు-సీజింగ్‌లు మరీ ప్రశ్నిస్తే అదనంగా మరోసారి సీల్ వేస్తారు అంతే..
- ఎన్నిసార్లైనా సీజింగ్‌లేనా..? ఎవరి లాభాపేక్ష కోసం మీ నిర్లక్ష్యపు విధులు..?
- ప్రశ్నిస్తే సిఎంసి "స్పెషల్ టాస్క్ ఫోర్స్" కమిటీ లేదని సాకును చూపుతున్న ఏసిపి..
- ముడుపులే లక్ష్యంగా..? మొక్కుబడి చర్యలు..? 'తిలాపాపం తలాపిడికెడు'..?

- చివరికి హైడ్రా కమిషనర్‌కు లేఖ కూడా రాశారు..!
- అయినా..! ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు తయారైంది..
- అక్రమ నిర్మాణాలపై చర్యల ఊసేలేదు..! అధికారులకు ఆలోచనే లేదని స్పష్టం..

ఈ నిజాంపేట్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్‌లో మరో ఘనకార్యం కూడా ప్రధానంగా చర్చకు దారితీస్తుంది..? ఒక ఏసిపి, టిపిఎస్, ఇద్దరు చైన్‌మెన్‌లు విధుల్లో ఉన్నప్పటికీ.. భవన నిర్మాణాలకు పర్మిషన్ లతో పనిలేనట్టు వ్యవహరిస్తున్నారు.. 5-6-7 అంతస్తులు పూర్తయ్యే వరకు అధికారులకి సమాచారం ఉండదట..! చైన్‌మెన్‌లు విధుల్లో ఉన్నది దేనికి కోసం..? వసూళ్ళ కోసమా..? అన్న ప్రశ్నలు తీవ్రంగా తలెత్తుతున్నాయి..





సర్వే నెం.109 ప్రభుత్వ భూమిలో ఉన్నట్టు రెవెన్యూ సర్వే స్కెచ్ మ్యాప్..

ప్రజల డబ్బుతో వేతనాలు పొందుతున్న.. ఆ రెండు ప్రభుత్వ శాఖల అధికారుల పని తీరుపై స్థానికంగా సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. నిజాంపేట్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల విధులంటే..! అక్రమ నిర్మాణాలకు సహకరించడం, అందినకాడికి పుచ్చుకోవడమే అన్నట్టు విధులు నిర్వర్తిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.. అందుకు రాజీవ్‌గాంధీ నగర్‌లో "అనుమతుల్లేని ఆకాశహర్మ్యాలు" బాచుపల్లి చౌరస్తాలో సీజ్‌చేసిన అనుమతుల్లేని అక్రమ నిర్మాణం పూర్తి.. నిజాంపేట్ రెడ్డీ అవెన్యూ వెంచర్ ప్లాట్ పేరుతో ప్రభుత్వ భూమిలో పర్మిషన్‌లు మంజూరు.. నిర్మాణ దశలో ఒకసారి, నిర్మాణం పూర్తయ్యాక రెండోసారి.. నోటీసులు-సీజింగ్‌లకే పరిమితం చేశారు.. తమ ఉనికిని చాటుకునే విధంగా నిజాంపేట్ టౌన్‌ప్లానింగ్ చర్యలు ఉండటం గమనార్హం..?మరోవైపు ప్రభుత్వ భూమిలో నిర్మించిన సంబంధిత అక్రమ నిర్మాణం పట్ల, బాచుపల్లి రెవెన్యూ నిర్లక్ష్యం కూడా ఇంచుమించు టౌన్‌ప్లానింగ్ తరహాలోనే ఉందని నిరూపణ అవుతుంది..!

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 20:**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలో అటు రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం..! ఇటు నిజాంపేట్ సర్కిల్-58 సిఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారుల అలసత్వంతో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం దర్జాగా పూర్తి చేశారు.. ప్రభుత్వ భూమిని గుర్తించి చట్టపరంగా, పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసిన రెవెన్యూ యంత్రాంగం, '2026 జనవరి నెలలోనే నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు, పర్మిషన్ 'రివోక్' కోసం లేఖను సిద్ధం చేసినప్పటికీ..! అదే లేఖను ఆలస్యంగా ఫిబ్రవరి 4న, నిజాంపేట్ సర్కిల్ ఇన్ వార్డులో సమర్పించడం పలు అనుమానాలకు తావిస్తోంది.. నోటీసులు-సీజింగ్‌లు, చేసిన నిజాంపేట్ సర్కిల్ అధికారులు కూడా తక్కవేమి కాదు.. సుమారు ఆరు నెలలు గడిచినా పర్మిషన్ రద్దు చేయకపోవడం గమనార్హం.. నిజాంపేట్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల, మరో హాస్యాస్పద విషయం ఏమిటంటే..! ఎలాంటి అక్రమ నిర్మాణమైనా నోటీసులు-సీజింగ్‌లకే పరిమితం చేయడం సంబంధిత అధికారులకే చెల్లుబాటు అవుతుంది.. సర్వే నెంబర్ 109 ప్రభుత్వ భూమిలో నిర్మాణం జరిగిందని రెవెన్యూ అధికారులు లేఖ రాసినా..? సర్కిల్ అధికారులు పెడచెవిన పెట్టడం ప్రశ్నలు తలెత్తుతున్నాయి..

నిజాంపేట్ సర్కిల్-58 సిఎంసి బాచుపల్లి చౌరస్తాలో సీజ్‌చేసిన అనుమతుల్లేని అక్రమ భవనం..



సీల్ తొలగించి, నిర్మాణం పూర్తిచేసిన బాచుపల్లి చౌరస్తా అక్రమ నిర్మాణం..

# కరీంనగర్ లోని జ్యువెలరీ షోరూంలు,హోటళ్లలో సిపి గౌస్ ఆలం ఆకస్మిక తనిఖీలు

**హైదరాబాద్ పెన్ పవర్:**
నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా బుధవారం కరీంనగర్ నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆధ్వర్యంలో పోలీసులు పలు బంగారు ఆభరణాల షోరూం లు,లాడ్జీలు,బస చేసే హోటళ్ల లో ఆకస్మిక తనిఖీలు నిర్వ హించారు.ఈ తనిఖీల్లో అడిషనల్ డీసీపీ వెంకట రమణ,ఏసీపీలు వెంకట స్వామి,వేణుగోపాల్,వాసాల సతీష్,ఇన్స్పెక్టర్ రాంచందర్ రావుతో పాటు స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ గౌస్ ఆలం హోటళ్లు, జ్యువె లరీ షోరూంల నిర్వాహకుల కు పలు కీలక సూచనలు,ఆదే శాలు జారీ చేశారు:బంగారు ఆభరణాల షోరూంలలో కట్టుదిట్టమైన భద్రత:జ్యువెల రీ దుకాణాల్లో ఖచ్చితంగా అర్హత గల భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సిపి సూచించారు.షోరూంల ప్రవేశ ద్వారాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ లోపలికి వచ్చే వారిని తనిఖీ చేయడానికి హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్ల ను ఖచ్చితంగా ఉపయోగిం చాలని ఆదేశించారు.

ఎమర్జెన్సీ అలారమ్స్ ఏర్పా టు:అత్యవసర సమయాల్లో అప్రమత్తం చేయడానికి దుకాణాల్లో పలు చోట్ల 'ఎమర్జెన్సీ అలారమ్స్' అమర్చాలని,వాటిని నొక్కిన వెంటనే పోలీసులకు సమా చారం అందేలా అధునాతన సాంకేతికతను అనుసంధానం చేసుకోవాలన్నారు. హోటళ్లు,లాడ్జీల నిర్వాహకు లకు ఆదేశాలు:హోటళ్లలో రూమ్ లు అద్దెకు ఇచ్చే సమయంలో కస్టమర్ల నుంచి ఖచ్చితంగా ఆధార్ కార్డ్ లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులను సేకరించాలి.వారు ఇచ్చే ఫోన్ నంబర్లను క్రాస్ చెక్ (నిజమా కాదా అని సరిచూసుకోవడం) చేసుకోవాలి.ఎవరైనా అను మానాస్పదంగా కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలి.

సీసీ కెమెరాల పర్యవేక్షణ: అన్ని వ్యాపార సముదాయా లు,హోటళ్లలో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూసు కోవాలని,వాటి

విజువల్స్ స్పష్టంగా ఉండేలా బ్యాకప్ సామర్థ్యం సరిగ్గా ఉండాలని స్పష్టం చేశారు.నగరంలో ప్రజల ఆస్తి,ప్రాణ రక్షణకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని, వ్యాపార సంస్థల నిర్వాహకు లు పోలీసుల నిబంధనలకు లోబడి వ్యాపారాలు నిర్వ హించి,నగర భద్రతలో భాగ స్వాములు కావాలని సిపి గౌస్ ఆలం పిలుపునిచ్చారు. భద్రతా ప్రమాణాల్లో అలస త్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## జంట నగరాల్లో మెడికల్ షాపులు బంద్

**హైదరాబాద్: పెన్ పవర్:** దేశ వ్యాప్తంగా బంద్ లో భాగంగా జంట నగరాల్లో ను మెడికల్ షాప్ లు మూసివేశారు.24 గంటల బంద్ కు దుకాణదారులు పిలుపునిచ్చారు.దీంతో ఉదయం నుంచే జంటనగరాల్లో మెడికల్ షాప్ లు మూతపడ్డాయి.కాగా ఆన్ లైన్ లో మందుల విక్రయం వల్ల తాము నష్టపోతున్నామని వారు పేర్కొన్నారు. హైదరాబాద్ లోని పంజాగుట్టలో ఆల్ ఇండియా కెమిస్ట్ డ్రగ్జిస్ట్ సంఘం హైదరాబాద్ నేతలు సమావేశమయ్యారు.నగరంలో మెడికల్ షాపుల బంద్ జరుగుతుందని ఎక్కడ కూడా షాపులు తెరిచి లేవన్నారు.కాగా అసోసియేషన్ రాష్ట్ర ఉప అధ్యక్షుడు శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ మెడికల్ షాపులు మూసివేశామన్నారు.

మరో మెడికల్ యజమాని మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న మాట వాస్తవమేనన్నారు.అయితే ప్రభుత్వం ఆన్లైన్ మందుల విక్రయాలను ప్రోత్సహించడం వల్ల తాము నష్టపోతున్నామని చెప్పారు.

కాగా మెడికల్ షాపుల బంద్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులతో ఈ అంశంపై చర్చించారు.ఎక్కడ అత్యవసర సేవలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు

## ఎపిక్ ఇంటర్నేషనల్ హాస్పిటల్

## - మెడ్ట్రానిక్ భాగస్వామ్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ బంజారాహిల్స్ లోనీ మినిమల్లీ ఇన్వాసివ్ వీన్ కేర్ను విస్తరించేందుకు ఎపిక్ ఇంటర్నేషనల్ హాస్పిటల్, మెడ్ట్రానిక్తో ఒప్పందం కుదుర్చుకుంది. వెరికోస్ వీన్స్కు పెద్ద శస్త్రచికిత్సలు, కుట్లు లేకుండా గ్లూ థెరపీ, =ఖీూ, లేజర్ వంటి డే-కేర్ విధానాలతో చికిత్స. నొప్పి, మచ్చలు తక్కువ. వేగంగా కోలుకొని రోజువారీ పనులకు త్వరగా వెళ్లవచ్చు. నిపుణుల సంప్రదింపులు, అధునాతన నిర్ధారణ పరీక్షలు, ఫాలో-అప్ కేర్ అన్నీ ఒకే చోట. ఎపిక్ చైర్మన్ డా. బాలాజీ పటేల్ కోలా మాట్లాడుతూ, రోగులకు ఇంటికి దగ్గరలోనే ప్రపంచ స్థాయి వాస్కులర్ కేర్ అందించడమే ధ్యేయమన్నారు. మెడ్ట్రానిక్ సీనియర్ డైరెక్టర్ ప్రతీక్ తివారీ ప్రకారం, ఈ భాగస్వామ్యంతో సిరల ఆరోగ్యంపై అవగాహన పెంచి, ముందస్తు చికిత్సను ప్రోత్సహిస్తారు అని అన్నారు.

## నకిలీ విసాతో వెళుతున్న వ్యక్తి అరెస్టు

**శంషాబాద్: పెన్ పవర్:** శంషాబాద్ ఎయిర్ పోర్టు నుండి రసూల్ ఖైమా దేశం వెళు తున్న వ్యక్తిని ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నకిలీ విస్సాతో వెళ్ళేందుకు వచ్చినట్టు గుర్తించారు. నిందితుని ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్ పోలీసులకు అప్పగించారు. ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్ పోలీసులు నిందితుని విచారణ చేస్తున్నారు.

## గ్రామ పంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర స్థాయి సర్పంచుల సమావేశం

**హైదరాబాద్ పెన్ పవర్:** వనస్థలిపురంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సౌదాని భూమన్న యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జక్క రాఘవేందర్ రెడ్డితో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన సర్పంచులు హాజరయ్యారు.

సమావేశంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి, సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్ నిధుల విడుదల, స్థానిక సంస్థలకు మరింత అధికారాల కల్పన, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, సర్పంచుల హక్కులను పరిరక్షించే దిశగా సంఘం రాష్ట్రవ్యాప్తంగా పోరాట కార్యాచరణ చేపడుతుందని తెలిపారు.

వివిధ జిల్లాల నుంచి వచ్చిన సర్పంచులు తమ ప్రాంతాల్లో ఎదురవుతున్న సమస్యలను సమావేశంలో ప్రస్తావించి పరిష్కార మార్గాలపై సూచనలు చేశారు.


ఉపసర్పంచ్ కు జాయింట్ చెక్ పవర్ వెంటనే రద్దు చేయాలి. 3,74 రాజ్యాంగ సవరణలు ప్రకారం 29 అంశాలు వాతంత్ర పంచాయితీలకు బదలాయించాలి. పంచాయితీలను స్థానికప్రభుత్వాలుగా గుర్తించాలి. ఏకగ్రీవంగా ఎన్నికైన 2134 గ్రామపంచాయితీలకు ప్రభుత్వం ప్రకటించిన నజరానాను తక్షణమే విడుదల చేయలి. గ్రామ పంచాయితిలలో వీధి దీపములు, మంచినీటి పథకములకు విద్యుత్ ఛార్జీలు ప్రభుత్వమే భరించాలి. పంచాయితీలకు కార్యాలయములు లేని గ్రామాలకు ప్రత్యేక నిధులతో వెంటనే కార్యాలయ భవనాలు నిర్మించాలి. లి సర్పంచ్లకు గౌరవ వేతనం రూ: 5 వేల నుండి రూ. 20 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవాలి. లి ఖాళీ వున్న గ్రామ పంచాయితీలలో కార్యదర్శులను నియమిచాలి పనిచేసే కారోబార్, పారిశుధ్య కార్మికులు మరియి యితర సిబ్బందికి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని తీర్మానించారు.




## బాలికను బెదిరించి లైంగిక దాడి

- ప్రేమ పేరుతో మైనర్ బాలికను మోసం చేసిన ఎ-1 బెదిరింపులతో లైంగిక దాడి..
- ఎ-2 అదే తరహాలో బాధిత మైనర్ బాలికను లైంగికంగా వేధింపులు..
- ఇద్దరు నిందితులను కోర్టులో హాజరు పరిచి, రిమాండ్‌కి తరలింపు..

### దుండిగల్‌లో ఇద్దరు అరెస్ట్.. పోక్సో కేసు నమోదు..




**దుండిగల్, పెన్ పవర్, మే 20:**
సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించినట్లు పోలీసులు తెలిపారు.. ఈ పోక్సో కేసులో దుండిగల్ గ్రామం, నిజాంపేట్ గ్రామానికి చెందిన ఇద్దరు నిందితులను, బాధితురాలు ఫిర్యాదు మేరకు, బుధవారం అదుపులోకి తీసుకున్న దుండిగల్ పోలీసులు కోర్టులో హాజరుపరిచారు.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇద్దరు నిందితుల్లో ఒకరు ఎ-1 నిందితుడు, బాధితురాలిని ప్రేమ పేరుతో మోసం చేశాడని, అనంతరం బాలికకు సంబంధించిన వ్యక్తిగత ఫొటోలు ఉన్నాయని బెదిరిస్తూ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో ఒప్పుకున్నట్లు తెలిపారు.. ఈ క్రమంలో అతని స్నేహితుడు ఏ-2 నిందితుడు, కూడా బాధిత బాలికను బెదిరించి లైంగిక దాడికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.. బాలిక ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసిన పోలీసులు, భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్లు 64(2)(ఎం), 351(2), 3(5)తో పాటు పోక్సో చట్టం 5(శ్రీ), 6 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో నిందితుల్లో ఒకరిపై గతంలోనూ పలు క్రిమినల్ కేసులు నమోదైనట్లు వెల్లడైంది.. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

## రసాయన శాస్త్రంలో కేత స్వరూపకు పీహెచ్.డీ.

**పటాన్ చెరు, మే 20, పెన్ పవర్:**
హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కేత స్వరూప డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'చాల్కోన్ కలిపిన పిరిడిన్-పిరిమిడిన్, 1,2,4-ఆక్సాడయాజోల్ కలిపిన ఇండోలిజైన్-థయాడయాజోల్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, జీవ మూల్యాంకనం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్తలూరి సుధాకర్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ స్వరూప చేసిన డాక్టరల్ పరిశోధన, ముఖ్యంగా క్యాన్సర్ చికిత్సలో, ఆశాజనకమైన వైద్యపరమైన అనువర్తనాలు కలిగిన నూతన రసాయన సమ్మేళనాల అభివృద్ధిపై దృష్టి సారిస్తుందన్నారు.

ఈ పరిశోధనలో భాగంగా, డాక్టర్ స్వరూప ఔషధ పరంగా ముఖ్యమైన రసాయన నిర్మాణాలను ఏకీకృతం చేయడం ద్వారా



జీవశాస్త్ర పరంగా ప్రాముఖ్యత కలిగిన రెండు శ్రేణుల సమ్మేళనాలను రూపొందించి, సంశ్లేషించినట్టు తెలిపారు. సంశ్లేషించిన ఈ సమ్మేళనాలను ఎన్ఎంఆర్ స్పెక్ట్రోస్కోపీతో సహా ప్రామాణిక విశ్లేషణాత్మక పద్ధతులను ఉపయోగించి నిర్మాణాత్మకంగా వర్గీకరించి, తదనంతరం వాటి జీవ క్రియాశీలతను మూల్యాంకనం చేశారన్నారు. అనేక సమ్మేళనాలు ప్రోత్సాహకరమైన ఫలితాలను కనబరిచాయని, భవిష్యత్తు ఔషధ అభివృద్ధికి వాటి సామర్థ్యాన్ని సూచిస్తున్నాయని వివరించారు. ఈ అధ్యయనం ఔషధ రసాయన శాస్త్ర రంగానికి విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని, క్యాన్సర్ చికిత్స కోసం సమర్థవంతమైన చికిత్సా ఏజెంట్ల అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుందన్నారు. డాక్టర్ స్వరూప సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ.

పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ధాన్యం నిల్వ చేసేందుకు గోదాంలను సిద్ధం చేయాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా (మే 20) పెన్ పవర్:**
: ధాన్యం నిల్వ చేసేందుకు జిల్లాలో అందుబాటులో ఉన్న గోదాంలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు.ధాన్యం సేకరణ,గోదాంల వినియోగం,తూకం వేసిన బస్తాల తరలింపు,వాహనాలు ,హమాలీల సంఖ్య పెంపు,మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్,ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం,సన్న రకాల సాగుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం,తదితర అంశాలపై బుధవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,పౌర సరఫరాల,సహకార శాఖ,గ్రామీణాభివృద్ధి శాఖ,మెప్మా,వ్యవసాయ,తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జిల్లాలో ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగుతుందని,చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని,రైతులకు క్షేత్ర స్థాయిలో భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజువారీగా సేకరణలో పురోగతి పెంచడంపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఉన్న గోదాంలను వినియోగంలోకి తీసుకువచ్చి,ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.తూకం వేసిన ధాన్యం బస్తాలను వాహనాల ద్వారా తరలించడం,దీని కోసం సరిపడా వాహనాలు సమకూర్చేలా సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు.హమాలీల సంఖ్యను మరింత పెంచి ధాన్యం లోడింగ్,మిల్లులు,అపరల్ పార్కులో అన్ లోడింగ్ చేయడంలో వేగం పెంచాలని ఆదేశించారు.రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు.సన్న రకం వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,వచ్చే సీజన్ లో రైతులు సన్న రకం వరి సాగు చేసేలా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో అవగాహన,విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు.అకాల వర్షాలు పడితే ఇబ్బందులు కలగకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని,త్వరితగతిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు.

# రాజీవ్ స్వగృహ తో రూ. 83 కోట్లు



**హైదరాబాద్, మే 20, పెన్ పవర్:**
హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో ఉన్న రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఓపెన్ ప్లాట్ల బహిరంగ వేలానికి భారీ స్పందన లభించింది. రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని తొర్రూరు, కుర్మల్‌గూడ, బహదూర్‌పల్లి లేఅవుట్లలోని మొత్తం 85 ప్లాట్లకు నిర్వహించిన ఈ వేలంలో బిడ్డర్లు పోటీ పడి కొనుగోలు చేశారు. నిర్దేశించిన కనీస ధర కంటే అదనపు ధరలు పలకడంతో ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.83 కోట్ల మేర భారీ ఆదాయం సమకూరింది. హైదరాబాద్ నగర పరిసర ప్రాంతాలలో ముఖ్యంగా ప్రతిష్ఠాత్మక ఫ్యూచర్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములకు మార్కెట్‌లో ఎంతటి భారీ డిమాండ్ ఉందో మరోసారి రుజువైంది. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ లేఅవుట్లలో ఉన్న ఓపెన్ ప్లాట్ల విక్రయానికి సోమవారం నిర్వహించిన బహిరంగ వేలానికి బిడ్డర్ల నుంచి అపూర్వ స్పందన లభించింది. రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని ప్రాంతాలైన తొర్రూర్‌లో 66 ప్లాట్లు, కుర్మల్‌గూడలో 11 ప్లాట్లు, బహదూర్‌పల్లిలో 8 ప్లాట్లతో కలిపి మొత్తం 85 ఓపెన్ ప్లాట్లకు ఈ వేలం నిర్వహించారు. పెద్ద అంబర్‌పేటలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ వేలం ప్రక్రియలో కొనుగోలుదారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో స్థిరాస్తి రంగానికి ఉన్న క్రేజ్ కారణంగా.. చదరపు గజానికి ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధర కంటే బిడ్డర్లు చాలా ఎక్కువ మొత్తాన్ని పాడుకుని ప్లాట్లను సొంతం చేసుకున్నారు. ఈ ప్లాట్ల విక్రయం ద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.83 కోట్ల మేర ఆదాయం వచ్చినట్లు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్ వెల్లడించారు. ఈ బహిరంగ వేలంలో ఓఆర్ఆర్, ఆదిభట్ల ఐటీ కారిడార్‌కు అత్యంత సమీపంలో ఉన్న తొర్రూర్ లేఅవుట్‌లో రికార్డు ధర పలికింది. ఇక్కడి ప్లాట్లను దక్కించుకోవడానికి బిడ్డర్లు ఒకరితో ఒకరు తీవ్రంగా పోటీ పడ్డారు. తొర్రూర్‌లో 200 నుంచి 700 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న 66 ప్లాట్లకు గానూ.. ప్రభుత్వం చదరపు గజానికి కనీస ధరగా రూ.25 వేలు నిర్ణయించింది. అయితే ఇక్కడ సగటున చదరపు గజానికి రూ.32,500 ధర లభించగా.. అత్యంత గరిష్ఠంగా ఒక ప్లాట్ ఏకంగా రూ.45,500 పలుకడం విశేషం. ఐటీ రంగానికి దగ్గరగా ఉండటం భవిష్యత్తులో వేగంగా వృద్ధి చెందే అవకాశం ఉండటమే ఈ స్థాయి పోటీకి కారణమని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మరోవైపు.. శంషాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలో ఉన్న కుర్మల్‌గూడ లేఅవుట్‌లో కూడా ల్యాండ్ వాల్యూస్ భారీగా పెరిగాయి. ఇక్కడ 200 నుండి 400 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్లకు చదరపు గజం కనీస ధర రూ.20 వేలుగాగా ప్రభుత్వం నిర్దేశించగా.. వేలంలో గరిష్ఠంగా రూ.27,500 వరకు ధర పలికింది. అలాగే ఔటర్ రింగ్ రోడ్డును ఆనుకుని ఉన్న మేడ్చల్ పరిధిలోని బహదూర్‌పల్లి లేఅవుట్‌లోని ప్లాట్లకు సైతం కొనుగోలుదారులు భారీగా పోటీ పడ్డారు. ఇక్కడ 200 నుంచి 1000 చదరపు గజాల విస్తీర్ణంలోని పెద్ద ప్లాట్లకు మార్కెట్‌లో మంచి ఆదరణ లభించింది. బహదూర్‌పల్లిలో చదరపు గజానికి కనీస ధర రూ.27 వేలుగా నిర్ణయించగా.. బిడ్డర్లు పోటీ పడటంతో అది గరిష్ఠంగా రూ.40,500 ధర పలికింది. ప్రభుత్వ లేఅవుట్లలో క్లియర్ టైటిల్స్, మౌలిక వసతులు ఉంటాయనే నమ్మకంతోనే ప్రజలు బహిరంగ మార్కెట్ కంటే ఎక్కువ ధరకైనా కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చారని అధికారులు వెల్లడిస్తున్నారు.

# ఢిల్లీలో అధికారం సాధ్యమేనా

**హైదరాబాద్, మే 20, పెన్ పవర్:**
తెలంగాణ రాజకీయాల్లో అధికారం దక్కించుకున్న ఏ నాయకుడికైనా ఢిల్లీ పీఠం ఒక తీపి కల. గతంలో కేసీఆర్ తన రెండో విడత పాలన చివరలో బీఆర్ఎస్ ద్వారా జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని ప్రయత్నించి, చివరికి సొంత ఇలాకాలోనే పట్టు కోల్పోయారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి తన మొదటి విడత పాలనలోనే.. అది కూడా పదవి చేపట్టిన కొద్ది కాలానికే తన జాతీయ ఆకాంక్షలను బయటపెట్టారు.
అయితే కేసీఆర్ ప్రస్థానానికి, రేవంత్ రెడ్డి ఆలోచనలకు మధ్య మౌలికమైన తేడాలు ఉన్నాయి. రేవంత్ రెడ్డికి ఉన్న అతిపెద్ద సానుకూలత కాంగ్రెస్ అనే జాతీయ పార్టీ అండ. కేసీఆర్ శూన్యం నుంచి ఒక జాతీయ వేదికను నిర్మించాల్సి రాగా, రేవంత్ కేవలం ఉన్న పార్టీలోనే తన స్థాయిని పెంచుకుంటే సరిపోతుంది. రేవంత్ తనకు జాతీయ ఆశలు ఉన్నాయని కానీ ఇప్పుడే కాదని చెబుతున్నారు. 2034లో అని చెబుతున్నారు. కేసీఆర్ తన రెండో పదవీకాలం ముగిసే వేళ జాతీయ రాజకీయాల గురించి గట్టిగా మాట్లాడటం మొదలుపెట్టారు. అప్పటికే పదేళ్ల పాలనపై వ్యతిరేకత మొదలైంది. కానీ రేవంత్ రెడ్డి తన మొదటి టర్మ్‌లోనే తన లక్ష్యాన్ని స్పష్టం చేశారు. ఇది ఒక రకంగా సాహసమే. నేను రెండు సార్లు సీఎంగా ఉంటాను, ఆ తర్వాతే జాతీయ రాజకీయాలకు వెళ్తాను అని చెప్పడం ద్వారా ఆయన తన కేడర్‌లో స్థిరత్వాన్ని నింపాలని చూస్తున్నారు. అయితే, పాలన ఇప్పుడిప్పుడే గాడిలో పడుతున్న తరుణంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల ప్రజలు ముఖ్యమంత్రి దృష్టి పాలన మీద ఉందా లేక వ్యక్తిగత ఎదుగుదల మీద ఉందా అని ప్రశ్నించే అవకాశం ఉంది. బీఆర్ఎస్ అనేది కేసీఆర్ , ఆయన కుటుంబం చుట్టూ తిరిగే పార్టీ. అక్కడ నిర్ణయాధికారం ఒక్కరిదే. కానీ కాంగ్రెస్ అలా కాదు. ఇక్కడ అంతర్గత ప్రజాస్వామ్యం ఎంత ఉంటుందో, గ్రూపు రాజకీయాలు కూడా అంతే బలంగా ఉంటాయి. రేవంత్ రెడ్డికి సొంత పార్టీలోనే బలమైన ప్రత్యర్థులు, సీనియర్లు ఉన్నారు. జాతీయ స్థాయికి ఎదగాలంటే ఆయన కేవలం ప్రతిపక్షాలనే కాదు, పార్టీలోని ఇతర పవర్ సెంటర్లను కూడా అధిగమించాల్సి ఉంటుంది. కేసీఆర్‌కు పార్టీలో ఎదురులేకపోవడం ఒక ప్లస్ అయితే, రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ జాతీయ నాయకత్వంతో ఉన్న సాన్నిహిత్యం అతిపెద్ద బలం. కేసీఆర్ తన హయాంలో తిరుగులేని ఆధిక్యతను ప్రదర్శించారు. రేవంత్ రెడ్డి ఇంకా ఆ స్థాయికి చేరుకోవాల్సి ఉంది. పాలనలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేయడం, ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా మాత్రమే ఆయన రెండోసారి ముఖ్యమంత్రి కాగలరు. ఒకవేళ సంక్షేమ పథకాల్లో విఫలమైతే, 2034 లక్ష్యం అనేది కేవలం కలగానే మిగిలిపోతుంది. తెలంగాణ ప్రజలు ప్రాంతీయ సెంటిమెంట్ కు ప్రాధాన్యత ఇస్తారు. తమ సీఎం ఢిల్లీ పర్యటనలకే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని ప్రజలు భావిస్తే, అది రాజకీయంగా పెద్ద డ్యామేజ్ కలిగిస్తుంది. తెలంగాణ సమాజం తమ నాయకుడు తమ కోసమే పని చేయాలని కోరుకుంటుంది. కేసీఆర్ ఎప్పుడైతే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అంటూ ఇతర రాష్ట్రాలపై ఫోకస్ పెట్టారో, అప్పుడే తెలంగాణ ఓటర్లు ఆయనకు దూరం కావడం మొదలైంది. రేవంత్ రెడ్డి ఈ పొరపాటు చేయకుండా జాగ్రత్త పడాల్సి ఉంది. రేవంత్ రెడ్డి జాతీయ నాయకుడిగా ఎదగాలంటే, ముందుగా తెలంగాణలో తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలి. ఒకవేళ తెలంగాణ ప్రజలు తమను నిర్లక్ష్యం చేస్తున్నారని భావిస్తే, రెండోసారి ముఖ్యమంత్రి అయ్యే అవకాశమే ఉండదు. కేసీఆర్ కంటే రేవంత్ రెడ్డికి బలమైన నెట్‌వర్క్, జాతీయ పార్టీ నేపథ్యం ఉన్న మాట వాస్తవమే అయినా.. రాజకీయాల్లో ప్రజా తీర్పు అత్యంత శక్తివంతమైనది. రేవంత్ రెడ్డి తన పాలనతో ప్రజలను మెప్పిస్తూ, ఢిల్లీ వైపు అడుగులు వేస్తేనే ఆయన కేసీఆర్ కంటే మెరుగైన ఫలితాలు సాధించగలరనేది ఎక్కువ మంది అభిప్రాయం.

# గచ్చిబౌలిలో గందరగోళం - ఐఐఐటీ జంక్షన్ ప్యాక్!

**హైదరాబాద్, మే 20, పెన్ పవర్:**
హైదరాబాద్ నగరం ప్రస్తుతం ఒక భారీ నిర్మాణ ప్రాంగణంలా మారిపోయింది. ఎటు చూసినా తవ్వకాలు, ఫ్లైఓవర్లు, అండర్ పాసుల పనులతో ట్రాఫిక్ నరకం కనిపిస్తోంది. ముఖ్యంగా ఐటీ కారిడార్ నుంచి మొదలుకొని నగరం నడిబొడ్డున ఉన్న కేబీఆర్ పార్క్ వరకు ప్రతిచోటా ఒకేసారి పనులు ప్రారంభించడంతో సమస్యలే కనిపిస్తున్నాయి. కొన్ని వారాలుగా నగరంలోని ప్రధాన కూడళ్లలో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోతున్నాయి. ముఖ్యంగా గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, ఉప్పల్ వంటి ప్రాంతాల్లో ప్రయాణం అంటేనే వాహనదారులు వణికిపోతున్నారు. ప్రభుత్వం ఒకేసారి డజనుకు పైగా ప్రాజెక్టులనుప్రారంభించడం, సరైన ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయకపోవడం వల్ల నగరవాసులకు చుక్కలు కనిపిస్తున్నాయి. అధికారులు తమ వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలన్న తొందరలో సామాన్యుల సౌకర్యాన్ని విస్మరించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగరానికి గుండెకాయ వంటి గచ్చిబౌలి ఐఐఐటీ జంక్షన్ వద్ద మల్టీ లెవల్ ఫ్లైఓవర్, అండర్ పాస్ పనులు ఏప్రిల్ నుంచి ఊపందుకున్నాయి. ఈ పనుల కారణంగా దాదాపు ఏడాది పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని పోలీసులు ప్రకటించారు. దీనివల్ల గచ్చిబౌలి స్టేడియం నుంచి విప్రో జంక్షన్ వరకు వెళ్లే దారిలో నిత్యం గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఐటీ ఉద్యోగులు ఆఫీసులకు చేరుకోవాలంటే అదనంగా గంట సమయం కేటాయించాల్సి వస్తోంది. ప్రత్యామ్నాయంగా సూచించిన నానక్రామ్‌గూడ, గోపనపల్లి మార్గాలు కూడా ఇరుగ్గా ఉండటంతో అక్కడ కూడా పరిస్థితి దారుణంగా మారింది. నగరం మధ్యలో ఉన్న ఏకైక గ్రీన్ లంగ్ కేబీఆర్ పార్క్ చుట్టూ ఆరు ఫ్లైఓవర్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అయితే, దీని కోసం వందలాది చెట్లను నరకడాన్ని పర్యావరణ ప్రేమికులు తీవ్రంగా వ్యతిరేకించారు. దీనిపై విచారించిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎకో సెన్సిటివ్ జోన్‌లో చెట్ల నరికివేతను తక్షణమే ఆపాలని స్టే ఇచ్చింది. దీనివల్ల ఇక్కడ పనులు తాత్కాలికంగా నిలిచిపోయినప్పటికీ, అప్పటికే చేసిన తవ్వకాల వల్ల ట్రాఫిక్ సమస్య మరింత జటిలమైంది. పర్యావరణం, అభివృద్ధి మధ్య సమతుల్యత దెబ్బతినడం వల్లే ఈ అస్తవ్యస్త పరిస్థితి నెలకొందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు నగరానికి తూర్పు ద్వారమైన ఉప్పల్ లో కూడా పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. ఫ్లైఓవర్ పనుల నిమిత్తం నేటి నుంచే అక్కడ ట్రాఫిక్ ఆంక్షలు కఠినతరం చేశారు. వరంగల్ వైపు నుంచి వచ్చే వాహనాలను మళ్లించడంతో ఇటు ఎల్బీనగర్, అటు నాచారం వైపు ఉన్న రోడ్లన్నీ వాహనాలతో నిండిపోయాయి. పశ్చిమ వైపు గచ్చిబౌలి, తూర్పు వైపు ఉప్పల్.. ఇలా రెండు వైపులా ఒకేసారి రోడ్లను మూసివేయడం అధికారుల ప్లానింగ్ లోపానికి నిదర్శనమని నగరవాసులు మండిపడుతున్నారు. నిర్మాణ పనులు ప్రారంభించే ముందు ట్రాఫిక్ మళ్లింపు కోసం ప్రత్యామ్నాయ రోడ్లను అభివృద్ధి చేయాలి. కానీ హైదరాబాద్‌లో రోడ్డు సగం తవ్విన తర్వాత గానీ ట్రాఫిక్ డైవర్షన్ల గురించి ఆలోచించడం లేదు. డ్రైనేజీ పైపులు, మెట్రో పిల్లర్లు, ఫ్లైఓవర్లు.. ఇలా అన్ని పనులు ఒకేసారి మొదలుపెట్టడం వల్ల జంక్షన్ల వద్ద గందరగోళం నెలకొంటోంది. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ఈ తవ్వకాలు మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది.
గుంతలు పడిన రోడ్లు, అసంపూర్తి పనులు వర్షపు నీటితో నిండితే పరిస్థితి ఊహకందని విధంగా ఉంటుందని వాహనదారులు భయపడుతున్నారు. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీస్ , వాటర్ బోర్డు అధికారుల మధ్య సరైన సమన్వయం లేకపోవడమే ఈ సమస్యకు మూల కారణమని స్పష్టమవుతోంది. అభివృద్ధి వద్దు అని మేము అనడం లేదు, కానీ ఒక పద్ధతి ప్రకారం పనులు చేయాలి. నగరం మొత్తాన్ని ఒకేసారి తవ్వేస్తే మేము ఎటు వెళ్లాలి అని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తాత్కాలిక ప్రాతిపదికన అయినా సరే ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నగరవాసులు కోరుకుంటున్నారు.

## మళ్లీ "గ్రేటర్" డ్రామా షురూ

**హైదరాబాద్, మే 20, పెన్ పవర్:** హైదరాబాద్ రాజకీయాల్లో మళ్లీ "గ్రేటర్" డ్రామా షురూ అయింది. ఎప్పట్నుంచో ఊరిస్తున్న జీహెచ్ఎంసీ ఎన్నికల నగారా మోగకముందే భాగ్యనగర వీధుల్లో పొలిటికల్ హీట్ మామూలుగా లేదు. పార్టీలన్నీ ఇప్పటికే క్యాలిక్యులేటర్లు.. కులాల మ్యాపులు, వాట్సాప్ వార్‌రూమ్‌లు దుమ్ముదులిపి బయటకు తీశాయి. అయితే ఈసారి అసలు ట్విస్ట్ ఏంటంటే... "మిత్రపక్షం" అనే పదానికి బీజేపీ సరికొత్త డెఫినిషన్ చెప్పబోతోందట.. నిన్నటిదాకా పక్కనే ఉండి మురిసిపోయిన జనసేనకు గట్టిగానే 'హ్యాండ్' ఇచ్చేలా ఉందనే టాక్ గట్టిగా వినిపిస్తోంది. ఇక అంతా మనదే! 2020 గ్రేటర్ ఎన్నికల్లో ఊహించని రీతిలో దూసుకొచ్చిన బీజేపీ, అప్పటినుంచి హైదరాబాద్‌పై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. "పాతబస్తీ నుంచి పటాన్‌చెరు వరకు కాషాయ జెండా" ఎగరేయాలనే కలతో ముందుకెళ్తోంది. ఇదే ఊపులో మొన్నటి అసెంబ్లీ.. నిన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కూడా భాగ్యనగరంలో తన ఓటు బ్యాంక్‌ను గట్టిగానే పెంచుకుంది. దీంతో ఈసారి జీహెచ్ఎంసీలో ఏపీలో కలిసిన కూటమి బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి రచ్చ లేపుతాయని.. సీట్ల పంపకాలు కూడా జరిగిపోతాయని పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ తెగ ఆశపడ్డారు. మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఒకే ఫ్రేమ్‌లో కనిపించగానే సోషల్ మీడియాలో "హైదరాబాద్‌లో కూటమి ప్రభంజనం" అంటూ పోస్టర్లు కూడా రెడీ అయిపోయాయి. కానీ బీజేపీ మైండ్ గేమ్ వేరేలా ఉంది. "ఆంధ్రాలో ఫ్రెండ్షిప్ ఓకే బ్రదర్... కానీ హైదరాబాద్ కార్పొరేషన్ మాత్రం మాదే!" అన్నట్టుగా లోపల స్క్రిప్ట్ మార్చేసిందట. తాజా పొలిటికల్ గుసగుసల ప్రకారం బీజేపీ ఈసారి జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 'సింగిల్ ప్లేయర్' గేమ్ ఆడాలని డిసైడ్ అయిందట. త్యాగాల 'తమ్ముడు'.. లెక్కల 'అన్నయ్య'.
ఎందుకంటే 2020 గ్రేటర్ ఎన్నికల్లో అప్పటికే అభ్యర్థులను ప్రకటించి.. ప్రచారానికి సిద్ధమైన జనసేన... బీజేపీ పెద్దల మాట కోసం లాస్ట్ మినిట్‌లో వెనక్కి తగ్గింది. "పెద్దన్న కోసం త్యాగం" మోడ్‌లో అప్పట్లో సైలెంట్ అయింది. కట్ చేస్తే, ఇప్పుడు ఆంధ్రాలో కూటమి సూపర్ హిట్ అయి పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం రేంజ్‌కు వెళ్లడంతో హైదరాబాద్‌లోనూ తమకు కనీసం ఓ పాతిక, ముప్పై సీట్లయినా ఇస్తారని జనసైనికులు లెక్కలు వేసుకున్నారు. కానీ ఇక్కడే కమలనాథులు తమ పక్కా కమర్షియల్ లెక్కలు బయటకు తీశారు. తెలంగాణలో మా ఓటు... మా సీటు... మా కార్పొరేటర్.. ఇక్కడ వేరే పార్టీలకు స్పేస్ ఇస్తే మా సొంత క్యాడర్ గుస్సా అవుతుంది. పైగా ఓట్లు చీలిపోతే లాభపడేది కాంగ్రెస్, బీఆర్ఎస్సే" అని బీజేపీ ఇంటర్నల్ మీటింగ్స్‌లో తేల్చేసిందట. అంటే జనసేన పరిస్థితి ఇప్పుడు "వచ్చిన వాడిని పంపించలేక.. పోయిన వాడిని ఆపలేక" అన్నట్టుగా తయారైంది. పవన్ కళ్యాణ్ రూట్ మ్యాప్ ఏంటి..? ఇప్పుడు అసలు సిసలైన ప్రశ్న ఏమిటంటే... పవన్ కళ్యాణ్ ఈసారి కూడా "సర్దుకుపోదాం రా.. పెద్ద ల్యాండ్ స్కేప్‌లో ఆలోచించాలి" అంటూ సైలెంట్ అయిపోతారా? లేక "తెలంగాణలో జనసేన ఉనికి చాటాలంటే ఫైట్ తప్పదు బాస్!" అంటూ ఒంటరిగానే బరిలోకి దిగుతారా? అనేది ఆసక్తికరంగామారింది. ఒకవేళ జనసేన నిజంగానే ఒంటరిగా పోటీ చేస్తే ఫలితం ఎలా ఉంటుందో ఊహించడం కష్టమే. ఎందుకంటే ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య త్రిముఖ పోరు నడుస్తోంది. ఈ ముగ్గురు ఉద్దండుల మధ్య జనసేనకు మైక్ దొరుకుతుందా? లేక కేవలం సోషల్ మీడియా పోస్టర్లకే పరిమితం అవుతుందా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఏదేమైనా గ్రేటర్ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ హైదరాబాద్ రాజకీయాలు థ్రిల్లర్ సినిమాను మించిపోయేలా ఉన్నాయి. ఇక మిగిలింది ఒక్కటే... "కూటమి ఉందా? లేదా? జనసేనకు బీజేపీ సారీ చెప్పిందా?" అన్న సస్పెన్స్‌కు అధికారికంగా ఎండ్ కార్డ్ పడటం.. చూద్దాం..

## జిల్లా వ్యాప్తంగా భారీ నాకాబందీ తనిఖీలు

- నెల్లికుదురు లో 2.5 కిలోల గంజాయి స్వాధీనం, ముగ్గురు అరెస్ట్.




**మహబూబాబాద్: పెన్ పవర్:** జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్-డివిజన్ల పరిధిలో పోలీసులు భారీ నాకాబందీ, ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టడం, రౌడీ షీటర్లు మరియు అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టడం ప్రధాన లక్ష్యంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్పోస్టులు, ప్రధాన రహదారులు, జాతీయ రహదారులు మరియు సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. మహబూబాబాద్ మరియు తొర్రూరు సబ్-డివిజన్ల పరిధిలో కలిపి మొత్తం 3485 వాహనాలను తనిఖీ చేశారు. మహబూబాబాద్ సబ్-డివిజన్ పరిధిలో 1985 వాహనాలను తనిఖీ చేయగా, నంబర్ ప్లేట్లు లేని 74 వాహనాలు, సరైన వాహన పత్రాలు లేని 49 వాహనాలను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టారు.
అలాగే తొర్రూరు సబ్-డివిజన్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక నాకాబందీలో 100 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో 12 మంది ఎస్సైలు, 4 మంది సీఐలు, 2 మంది డీఎస్పీలు పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా 1500 వాహనాలను తనిఖీ చేశారు. ఈ నాకాబందీ సందర్భంగా నెల్లికుదురు ప్రాంతంలో నిర్వహించిన తనిఖీలలో ఒక కారులో సుమారు 2.5 కిలోల గంజాయి పట్టుబడింది. ఈ కేసులో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, గంజాయి తరలింపుకు ఉపయోగించిన కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అక్రమ రవాణాపై జిల్లా పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.
జిల్లా ఎస్పీ డా. శబరీష్, స్వయంగా మహబూబాబాద్ పట్టణంలోని మూడు కోట్ల సెంటర్, ధరణి హాస్పిటల్ సమీపంలోని నాకాబందీ పాయింట్లను పరిశీలించి విధుల్లో ఉన్న పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు.

# సీఎం రేవంత్ ను కలిసిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు

**హైదరాబాద్: పెన్ పవర్:** శిక్షణలో వున్న 2025 బ్యాచ్ ఐఏస్ అదికారులు బుధవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ట్రైనీ ఐఏఎస్ లు ఈట్టబోయిన సాయి శివాణీ, సచిన్ బసవరాజ్ గుట్టూరు,
పోతరాజు హరి ప్రసాద్,పరాస్ కుమార్, పి సురేష్, నేలతూరు శ్రీకాంత్ రెడ్డిలు సీఎం ను కలిసారు. ఈ కార్యక్రమంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఛైర్ పర్సన్ శాంతి కుమారి, కోర్సు డైరెక్టర్ కందుకూరి ఉషారాణి తదితరులు వున్నారు.

## గంజాయి విక్రయిస్తున్న నిందితుడు అరెస్ట్

## -- రిమాండ్ కి తరలింపు

**నిందితుని వద్ద నుండి ఒక కిలో గంజాయి స్వాధీనం**

**హైదరాబాద్: పెన్ పవర్:** విశ్వసనీయ సమాచారంతో ఖానాపూర్ మండలం రామరెడ్డిపల్లి బస్ స్టాప్ సమీపంలో ఆకస్మిక దాడి నిర్వహించి,బీహార్ రాష్ట్రానికి చెందిన మనీష్ పాస్వాన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.
నిందితుడి వద్ద నుండి ఒక కిలో (లక్ష రూపాయల విలువ) గల గంజాయి,ఒక రియల్‌మీ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. విచారణలో నిందితుడు బీహార్ రాష్ట్రం నుండి గంజాయి తీసుకువచ్చి ఖానాపూర్ ప్రాంతంలో చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఈ దాడిని, స్వాధీనం,విచారణ ప్రక్రియ మొత్తం కూడా ఈ-సాక్ష్య యాప్ ద్వారా వీడియో చిత్రీకరణ చేయడం జరిగింది. నిందితుడిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మాదకద్రవ్యాల వ్యాపారం, సరఫరా,గంజాయి సాగుపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఖానాపూర్ సీఐ అజయ్, ఎస్ఐ రాహుల్, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రత్యేకంగా అభినందించారు

# పెద్ది రికార్డ్ వ్యూస్

**హైదరాబాద్, మే 20, పెన్ పవర్:** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరో గా నటించిన 'పెద్ది' చిత్రం జూన్ 4 న విడుదల అవ్వబోతున్న సందర్భంగా నిన్న మేకర్స్ ముంబై లో భారీ ఈవెంట్ ని ఏర్పాటు చేసి అన్ని భాషల్లోనూ విడుదల చేశారు. ఈ ట్రైలర్ కి నెటిజెన్స్ నుండి డివైడ్ రెస్పాన్స్ వచ్చింది కానీ, సోషల్ మీడియా లో మాత్రం సెన్సేషనల్ వ్యూస్ ని సొంతం చేసుకుంది. రామ్ చరణ్ కి ఉన్నటువంటి గ్లోబల్ క్రేజ్ కారణంగా ఈ రేంజ్ వ్యూస్ వచ్చాయని అంటున్నారు విశ్లేషకులు. కేవలం యూట్యూబ్ లో మాత్రమే కాదు , ఇన్ స్టాగ్రామ్ , ట్విట్టర్ , ఫేస్ బుక్ ఇలా అన్ని యాప్స్ లోనూ ఈ చిత్రానికి రికార్డు స్థాయి వ్యూస్ వచ్చాయి. ఇలా అన్ని సోషల్ మీడియా నెట్ వర్క్ల నుండి ఈ చిత్రానికి 101 మిలియన్ వ్యూస్ వచ్చాయట.కేవలం రామ్ చరణ్ ఇన్ స్టాగ్రామ్ హ్యాండిల్ నుండి ఈ సినిమా ట్రైలర్ కి 20 మిల్లియన్లకు పైగా వ్యూస్ వచ్చాయి. అదే విధంగా యూట్యూబ్ లో ఈ ట్రైలర్ తెలుగు వెర్షన్ కి 38 మిలియన్ వ్యూస్ రాగా, హిందీ వెర్షన్ ట్రైలర్ కి 33 మిలియన్ వ్యూస్ వచ్చాయి. మిగిలిన వెర్షన్స్ కి కలిపి యూట్యూబ్ లోనే 81 మిలియన్ వ్యూస్ వచ్చాయి. ఇది సాధారణమైన విషయం కాదు. దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు ఈ సినిమాకు ఆడియన్స్ లో ఎలాంటి క్రేజ్ ఉంది అనేది. వాళ్ళ అంచనాలకు తగ్గట్టుగా ఈ చిత్రం ట్రైలర్ ఉండుంటే వేరే లెవెల్ లో ఓవర్సీస్ అడ్వాన్స్ బుకింగ్స్ పెరిగేవని , కానీ బ్యాడ్ లక్ అని అంటున్నారు రామ్ చరణ్ ఫ్యాన్స్. ఇకపోతే ఈ చిత్రానికి సంబంధించిన మూడవ పాటని ఈ నెల 22 న విడుదల చేయబోతున్నారు. భోపాల్ లో ఒక మ్యూజికల్ నైట్ ని నిర్వహించి , ఏ.ఆర్. రెహమాన్ లైవ్ పెర్ఫార్మన్స్ ద్వారా ఈ సాంగ్ రిలీజ్ కాబోతుంది.అదే విధంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ని రెండు ప్రాంతాల్లో నిర్వహించాలని అనుకుంటున్నారు. ఈ సినిమా నేపథ్యం విజయనగరం జిల్లాలో ఉంటుంది కాబట్టి, మొదటి ప్రీ రిలీజ్ ఈవెంట్ ని జూన్ 2 న అక్కడే ప్లాన్ చేస్తున్నారు. అదే విధంగా రెండవ ప్రీ రిలీజ్ ఈవెంట్ ని హైదరాబాద్ లో ఏర్పాటు చేయబోతున్నారు. ఈ రెండు ప్రీ రిలీజ్ ఈవెంట్స్ లో , ఎదో ఒక ఈవెంట్ లో రిలీజ్ ట్రైలర్ ని విడుదల చేస్తారట. అదే విధంగా హైదరాబాద్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా రాబోతున్నట్టు సమాచారం.

## ట్రాక్టర్ను ఢీకొట్టిన బైక్.. ముగ్గురు మృతి

**మహబూబాబాద్: పెన్ పవర్:** తొర్రూరు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ధాన్యం లోడుతో వెళుతున్న ట్రాక్టర్ను వెనుక నుంచి వచ్చిన బైక్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. వెలికట్ట శివారులో ఈ ప్రమాదం జరిగింది. మృతులు దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామానికి చెందిన అల్లి సంపత్(25), లింగమల్ల సతీష్(28), పొట్టకర్ల వంశీ(22) గా గుర్తించారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## సాక్ ఐతో సోషల్ మీడియా అస్త్రం

**హైదరాబాద్, మే 20, పెన్ పవర్:** సోషల్ మీడియాపై నిఘా పెట్టేందుకు హైదరాబాద్ పోలీసుల చేతికి సరికొత్త అస్త్రం దొరికింది. ఏఐ సాయంతో నెట్టింట ఫేక్ ప్రచారాలు చేసేవారు, సంఘ విద్రోహ శక్తులపై ఎప్పటికప్పుడు డేగ కన్ను పెట్టనున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా 'సాక్ ఐ' పేరుతో ఏఐ యాప్ను ప్రారంభించారు. తాజాగా ఈ సాక్ ఐ యాప్.. దానికి సంబంధించిన వివరాలను హైదరాబాద్ పోలీసులు.. వెల్లడించారు. ఈ సాక్ ఐతో నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని సీపీ సజ్జనార్ వెల్లడించారు.ప్రస్తుతం సమాజం అంతా సోషల్ మీడియాలోనే మునిగిపోయింది. ఏ విషయమైనా, మన ఆలోచనలు అయినా సోషల్ మీడియాలో పంచుకోవడం అందరికీ అలవాటుగా మారిపోయింది. అయితే ఇప్పుడు ఈ సోషల్ మీడియాలోనే ప్రమాదకరమైన సమాచారం, విద్వేషాలను రెచ్చగొట్టడం, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన విషయాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం నేరాలను అరికట్టడం, నిందితులను పట్టుకోవడం కోసం.. పోలీసులు సోషల్ మీడియాను జల్లెడ పడుతున్నారు. కానీ రకరకాల సోషల్ మీడియా ప్లాట్ఫాంలు, వాటిలో కోట్ల కొద్దీ అకౌంట్లను తనిఖీ చేయడం పోలీసులకు వీలు కావడం లేదు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ పోలీసులు సరికొత్త టెక్నాలజీని ఉపయోగించుకుంటున్నారు.ప్రస్తుతం టెక్నాలజీలో శరవేగంగా విస్తరిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో సోషల్ మీడియాలో విద్వేషాలను రెచ్చగొట్టేవారిపై ఉక్కుపాదం మోపేందుకు రెడీ అయ్యారు. సోషల్ మీడియా అబ్జర్వేషన్ అండ్ సైబర్ ఇంటెలిజెన్స్ సాక్ ఐ ) పేరుతో సరికొత్త ఏఐ అప్లికేషన్ను అందుబాటులోకి తీసుకువచ్చారు. హైదరాబాద్లో లా అండ్ ఆర్డర్కు విఘాతం కలిగించేలా.. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసే వారిని గుర్తించడం, అసాంఘిక శక్తుల కదలికలను ఎప్పటికప్పుడు పసిగట్టేలా ఈ అత్యాధునిక టెక్నాలజీ వ్యవస్థను హైదరాబాద్ పోలీస్ ఐటీ విభాగం తయారు చేసింది.సోషల్ మీడియాపై నిఘా పెట్టేందుకు గతంలో భారీగా సిబ్బంది అవసరం అయ్యేదని.. గంటల తరబడి శ్రమించాల్సి వచ్చేదని పేర్కొన్న పోలీసులు.. ఈ సాక్ ఐ ఏఐ యాప్ ద్వారా ఇక నుంచి అన్నీ ఆటోమేటిక్గా జరగనున్నాయి. ఈ సాక్ ఐలోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెంట్ డ్యాష్బోర్డ్ ద్వారా డయల్ 100 కాల్స్.. ఇంటర్నెల్ ఇంటెలిజెన్స్ డేటా, హైదరాబాద్లో జరుగుతున్న ప్రధాన సంఘటనలకు సంబంధించిన వివరాలను ఒకే చోటుకు తీసుకువచ్చి.. అధికారులకు పూర్తి అవగాహన కల్పిస్తుంది.ఇక సాక్ ఐని.. ప్రయోగాత్మక పరీక్షించగా.. అద్భుతమైన పనితీరును కనబరిచినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది మొదట్లో పురానాపూల్ ఎక్స్ రోడ్ ఘటనకు సంబంధించి 85 విద్వేషపూరిత, మతపరంగా రెచ్చగొట్టేలా చేసిన అంశాలను.. గుడిమల్కాపూర్ వివాదానికి సంబంధించి పలు సోషల్ మీడియా అకౌంట్లలో ఉన్న 126 పోస్టులను ఈ సాక్ ఐ గుర్తించింది. ఇలాంటి కంటెంట్ను సోషల్ మీడియా నుంచి తక్షణమే తొలగించడం ద్వారా నగరంలో లా అండ్ ఆర్డర్ను కాపాడటమే కాకుండా.. విద్వేషాలను రెచ్చగొట్టే వారిని గుర్తించడం సాధ్యమైందని పోలీసులు తెలిపారు.మరీ ముఖ్యంగా హైదరాబాద్లో డ్రగ్స్ సరఫరా, మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై ఈ సాక్ ఐ సిస్టమ్ దృష్టి పెడుతుందని పోలీసులు వెల్లడించారు. చిన్నారులపై లైంగిక వేధింపులకు సంబంధించిన కంటెంట్.. సైబర్ బుల్లీయింగ్, స్టాకింగ్ వంటి వాటిని కూడా గుర్తించి అలర్ట్ చేస్తాయని తెలిపారు. సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుల తీవ్రత ఆధారంగా వాటిని హై, మీడియం, లో రిస్క్ కేటగిరీలుగా విభజించి.. అభ్యంతరకర పోస్టులను తొలగించేలా ఆయా సోషల్ మీడియా ప్లాట్ఫాంలకు అలర్ట్ ఇస్తుందని పేర్కొన్నారు.వివాదాస్పద సోషల్ మీడియా పోస్టులను మళ్లీ మళ్లీ షేర్ చేసే వారిని.. గుర్తిస్తుంది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం సోషల్ మీడియాలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంది. ప్రతీ ఫిర్యాదుకు ఒక యునిక్ ట్రాకింగ్ నంబర్ ఉంటుంది. ఆ సమస్య పరిష్కారం అయ్యే వరకు ఎండ్ టు ఎండ్ మానిటరింగ్ చేస్తారు. హైదరాబాద్లో రోజూ జరిగే ధర్నాలు, ర్యాలీలు, నిరసనలు, మతపరమైన ఊరేగింపులపై ముందస్తు నిఘా ఉంచేందుకు ఈవెంట్ బేస్డ్ మానిటరింగ్ ఏర్పాటు చేశారు. ఆయా కీవర్డ్స్ ఆధారంగా సోషల్ మీడియా కార్యకలాపాలను ట్రాక్ చేస్తూ.. ఏదైనా ముప్పు ఉంటే పోలీసులను అలర్ట్ చేస్తుంది.ఈ అత్యాధునిక సాక్ ఐ ఏఐ టెక్నాలజీతో పోలీసులపై పనిభారాన్ని తగ్గించడమే కాకుండా.. నేరాలకు అడ్డుకట్ట వేయడంలో సమూల మార్పులు వస్తాయని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఆశాభావం వ్యక్తం చేశారు. సంఘ విద్రోహ శక్తుల ఆటకట్టించేందుకు.. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చేందుకు దీన్ని రూపొందించామని తెలిపారు. ప్రస్తుత టెక్నాలజీ కాలానికి అనుగుణంగా నేరగాళ్లు.. సోషల్ మీడియాలో అస్త్రంగా చేసుకుంటున్న తరుణంలో.. ఈ టెక్నాలజీతో వారిని సమర్థంగా ఎదుర్కొంటామన్నారు.

# తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష పదవికి సునీల్ నారంగ్ రాజీనామా

**హైదరాబాద్, మే 20: పెన్ పవర్:** తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష పదవికి ప్రముఖ సినీ నిర్మాత, వ్యాపారవేత్త సునీల్ నారంగ్ రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన సమర్పించిన రాజీనామా లేఖను ఛాంబర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ పరిశీలించి ఆమోదించింది. తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరపున విడుదల చేసిన అధికారిక లేఖలో, సునీల్ నారంగ్

సమర్పించిన రాజీనామా పత్రాన్ని పరిశీలించిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, ఆయన నిర్ణయాన్ని గౌరవిస్తూ అధ్యక్ష పదవి నుంచి తక్షణమే విముక్తి కల్పించినట్లు వెల్లడించారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# క్యాబ్ సర్వీసుల్లో సరికొత్త విప్లవం.. కిలో మీటరుకు రూ. 8 మాత్రమే

**హైదరాబాద్, మే 20, పెన్ పవర్:** ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి సంస్థలు భారత్లో రైడ్ హైలింగ్ మార్కెట్లో ఆధిపత్యం చెలాయిస్తున్న వేళ.. ఇప్పుడు వీటికి గట్టి పోటీ ఇచ్చేందుకు వియత్నాం ఎలక్ట్రిక్ వెహికిల్ మేకర్ విన్ఫాస్ట్ సిద్ధంగా ఉంది. అతి త్వరలోనే భారత మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు చూస్తోంది. ఇది భారత క్యాబ్ సర్వీసుల్లో పెను సంచలనాలు సృష్టిస్తుందని భావిస్తున్నారు. చాలా తక్కువ ధరల్లోనే ఎలక్ట్రిక్ క్యాబ్ సేవలు అందిస్తూ మార్కెట్ను షేక్ చేయాలని చూస్తున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం క్యాబ్ సర్వీసుల్లో ఉన్నటువంటి ఓలా, ఉబర్ వంటి కంపెనీలు కిలోమీటరుకు సగటున రూ. 12 నుంచి రూ. 20 వరకు వసూలు చేస్తుండగా.. విన్ఫాస్ట్ కిలోమీటరుకు రూ. 8 తోనే సర్వీసుల్ని లాంఛ్ చేయాలని చూస్తోంది. ప్రస్తుత మార్కెట్ ధరలతో పోలిస్తే ఇది చాలా తక్కువగా ఉండటంతో వినియోగదారుల్ని ఆకర్షించే అవకాశం ఉందని భావిస్తున్నారు.క్యాబ్ సర్వీసుల్ని భారీ ఎత్తున లాంఛ్ చేసేందుకు.. గ్రేటర్ నోయిడాలో సుమారు 1000 టర్కోయిజ్ (ఆకుపచ్చ– నీలం) కలర్ కాంపాక్ట్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ను పార్క్ చేసి ఉంచారు. ప్రస్తుతం డ్రైవర్లను నియమించుకునే దశలో ఉంది. ఇక్కడ వారికి కూడా ఆకర్షించే జీతాలు ఆఫర్ చేస్తుండటం విశేషం. నెలకు రూ. 40 వేల ఫిక్స్డ్ శాలరీతో నియామకాల్ని చేపడుతోంది. దీంతో మరోవైపు ఈ ఉద్యోగాలపైనా ఆసక్తి పెరుగుతోంది.తొలి దశ సేవల్ని.. నోయిడా నుంచే ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. విన్ఫాస్ట్ క్యాబ్ సర్వీస్ బుకింగ్ కోసం.. తన గ్రీన్ అండ్ స్మార్ట్ మొబిలిటీ ( సంస్థ యాప్లోకి వెళ్లాల్సి ఉంటుంది. ఈ జీఎస్ఎం సంస్థ పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనాలతోనే కార్యకలాపాల్ని నిర్వహించనుంది. లైమో గ్రీన్ అనే ప్రీమియం ఎలక్ట్రిక్ వీఎం ఇందులో కీలకంగా ఉంది. 3 వరుసల సీట్లతో ఉండే.. ఈ వెహికిల్ ప్రీమియం క్యాబ్ సెగ్మెంట్ను టార్గెట్ చేస్తున్నట్లు తెలుస్తోంది.టెస్టింగ్ సమయంలో భారత రోడ్లపై ఈ వాహనం ఇప్పటికే దర్శనం ఇచ్చింది. విన్ఫాస్ట్ ఎఖ్ 5 ఎలక్ట్రిక్ క్రాసోవర్ కూడా క్యాబ్ సర్వీసుల్లో భాగం అవుతుందని భావిస్తున్నారు. ఇక్కడ విన్ఫాస్ట్ క్యాబ్ సర్వీసుల్లో కొత్త వ్యూహం రచిస్తోంది. వాహనాల తయారీ నుంచి క్యాబ్ సర్వీస్ వరకు మొత్తం నియంత్రణ వారి చేతుల్లోనే ఉండనుంది. ఇతర డ్రైవర్లు లేదా థర్డ్ పార్టీ యాప్స్పై ఆధారపడకుండా విన్ఫాస్ట్ వాహనాలనే.. వీరు నియమించిన డ్రైవర్లతోనే కార్యకలాపాలు నిర్వహించనుంది.ఇటీవల బ్లూస్మార్ట్ క్యాబ్ సర్వీసులు నిలిచిపోవడంతో ఎలక్ట్రిక్ క్యాబ్ మార్కెట్లో ఏర్పడిన ఖాళీని.. భర్తీ చేయాలని విన్ఫాస్ట్ చూస్తోంది. భారత్లో ఎలక్ట్రిక్ మొబిలిటీకి కేంద్రం ప్రోత్సాహకాలు అందిస్తుంది ఈ క్రమంలోనే తమిళనాడులో తయారీ యూనిట్ కూడా ఏర్పాటు చేస్తున్న సంస్థ.. ఇప్పుడు క్యాబ్ సర్వీసులతో నేరుగా వినియోగదారుల మార్కెట్లోకి ఎంట్రీ ఇస్తోంది.

# 23న యాదగిరిగుట్టలో కేబినెట్ సమావేశం

**హైదరాబాద్, మే 20, పెన్ పవర్:** ఈనెల 21వ తేదీన తెలంగాణ కేబినెట్ భేటీ జరగనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. అయితే తాజాగా ఆ సమావేశాన్ని వాయిదా వేసింది. ఈనెల 21వ తేదీన సరస్వతి అంత్య పుష్కరాలు ఉన్న నేపథ్యంలో.. రెండు రోజుల తర్వాత నిర్వహించాలని నిర్ణయించుకుంది. ఈ మంత్రివర్గ సమావేశాన్ని హైదరాబాద్లోని సచివాలయంలో కాకుండా ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టలో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం రాష్ట్ర రాజకీయాలతోపాటు.. పాలనా పరమైన నిర్ణయాల్లో అత్యంత ఆసక్తికరంగా మారింది.మొదట కేబినెట్ భేటీని ఈనెల 21వ తేదీనే నిర్వహించాలని భావించినా.. ఆ రోజు సరస్వతి పుష్కరాలు ఉండటంతో ఈనెల 23వ తేదీకి మార్చింది. ఇక అదే 23వ తేదీన యాదగిరిగుట్టలో వేద పాఠశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనుండటం గమనార్హం. మంత్రివర్గ సమావేశం అంటే రాజధాని హైదరాబాద్కే పరిమితం కాకుండా.. రాష్ట్ర ప్రజలకు, పుణ్యక్షేత్రాల వద్దకు ప్రభుత్వ పాలనను తీసుకెళ్లాలనే సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలో భాగంగానే ఈ సరికొత్త ఆలోచన చేసినట్లు తెలుస్తోంది. ఇక రాష్ట్రంలోని ప్రముఖ ఆలయం, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో కేబినెట్ భేటీని నిర్వహించడం విశేషం. ఈ నిర్ణయం వల్ల ఆధ్యాత్మిక, రాజకీయ సందేశాన్ని తెలంగాణ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం.

అయితే ఇలా కేబినెట్ భేటీని హైదరాబాద్ బయట నిర్వహించడం ఇదేం తొలిసారి కాదు. గతంలో కూడా సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రివర్గ సమావేశాన్ని మేడారంలో నిర్వహించారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన సమ్మక్క సారక్క జాతర సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మేడారంలోనే కేబినెట్ భేటీని ఏర్పాటు చేశారు. అక్కడే జాతరకు సంబంధించిన ఏర్పాట్లతోపాటు.. భక్తులకు సౌకర్యాలు, నిధుల విడుదలకు సంబంధించిన కీలక నిర్ణయాలకు ఆమోదం కల్పించారు.ఇప్పుడు కూడా అలాంటి వ్యూహాన్నే యాదగిరిగుట్టలోనూ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం వల్ల స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకుని.. వాటిపై తక్షణమే స్పందించే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. బాసర సరస్వతి అంత్య పుష్కరాలు ఈనెల 21వ తేదీన ప్రారంభం కానుండటంతో.. తెలంగాణ ప్రభుత్వం బాసరలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లను చేస్తోంది. ఈ వేడుకకు చాలా మంది మంత్రులు హాజరుకానుండటంతో.. ఆ రోజున కేబినెట్ భేటీని వాయిదా వేశారు.

# అమెరికాను లైట్ తీసుకుంటున్న ఇండియా

**న్యూఢిల్లీ, మే 20, పెన్ పవర్:** అమెరికా.. ఈ పేరు వింటేనే ఒకప్పుడు భారత దేశ పరిపాలకులు భయపడేవారు. అమెరికా నుంచి ఎవరైనా ప్రతినిధులు వస్తున్నారంటే అలర్ట్ అయిపోయేవారు. అమెరికా అధ్యక్షుడు గనుక ఇండియాలో పర్యటిస్తే.. దేవుడు భూమ్మీదకి వచ్చినట్టు భావించేవారు. సకల సౌకర్యాలు చేసేవారు. గొప్ప గొప్ప సత్కారాలు చేపట్టేవారు. అమెరికా చెప్పినట్టు వినేవారు. ఒక్క ముక్కలో చెప్పాలంటే అమెరికా చేతిలో కీలు బొమ్మలాగా వ్యవహరించేవారు.ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అమెరికా చెప్పినట్టు వినడం కాదు కదా.. అమెరికా గట్టిగా హెచ్చరికలు చేసిన సరే వినిపించుకునే పరిస్థితి లేదు. అమెరికా ఏం చేసినా సరే నిశ్శబ్దంగా ఉండే అవకాశం లేదు. ఎందుకంటే ఇప్పుడు ఇండియా మారిపోయింది. నయా ఇండియా గా అవతరించింది. భయపడే స్థాయి నుంచి నిలబడే స్థాయికి.. వణికే స్థాయి నుంచి ఎదురు చెప్పే స్థాయికి ఎదిగింది. అందువల్లే ఇండియా విషయంలో అమెరికా ఒకప్పటి మాదిరిగా ఉండడం లేదు. ఒకప్పటి స్థాయిలో బెదిరింపులకు పాల్పడటం లేదు.మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో యుద్ధం జరుగుతోంది. పరిణమాలు వేగంగా మారిపోతున్నాయి. ముఖ్యంగా క్రూడ్ ఆయిల్ దిగుమతి విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనివల్ల భారత్ లాంటి అతిపెద్ద దిగుమతి దారు దేశానికి ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడుతోంది. దీనివల్ల దేశంలో ధరల స్థాయి నిరంతరం పెరుగుతోంది.. ఇది ఎక్కడదాకా వెళ్తుందో తెలియదు. పైగా చమురు కంపెనీలకు ప్రతిరోజు 750 కోట్ల వరకు నష్టం వస్తుంది. కొనుగోలు ధరలు పెరిగిపోవడం.. ఇతర ఖర్చులు అధికంగా కావడంతో కంపెనీలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయి. అంతకుముందే కంపెనీలకు రోజుకు 1000 కోట్ల వరకు నష్టాలు వచ్చాయి. ఈనెల 15న లీటర్ పెట్రోల్, డీజిల్ మీద మూడు రూపాయలు చొప్పున పెంచడంతో.. కొంతవరకు నష్టాలు భర్తీ అయ్యాయి.క్రూడ్ ఆయిల్ విషయంలో భారత్ ముందుచూపుతో వ్యవహరించింది. రష్యా నుంచి గతంలో భారత్ ముడి చమురు కొనుగోలు చేసేది. ఇప్పుడు కూడా కొనుగోలు చేస్తోంది. ఉక్రెయిన్ తో యుద్ధం వల్ల రష్యా నుంచి ముడి చమురు భారత్ కొనుగోలు చేయడాన్ని అమెరికా ప్రశ్నించింది. ఈనెల 16 వరకే ముడి చమురు కొనుగోలు చేయాలని డెడ్లైన్ విధించింది. ఇప్పటికే

ఆ గడువు ముగిసిపోయింది. ఆయనప్పటికీ రష్యా నుంచి భారత్ ముడి చమురు కొనుగోలు చేయడం ఆగదని పెట్రోలియం శాఖ కార్యదర్శి సుజాతశర్మ ఇప్పటికే ప్రకటించారు. దీంతో ఇకపై కూడా భారతదేశానికి రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఏప్రిల్ 17 ముందు వరకు నౌకలలో లోడ్ చేసిన రష్యా చమురును ఏ దేశమైనా కొనుగోలు చేయవచ్చు. ఆంక్షలు ఉండవు. పైగా గతంలో రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేసింది. ఇప్పుడు కూడా కొనుగోలు చేస్తుంది.. అయితే భారత్ నుంచి ఈ ప్రకటన రావడంతో.. రష్యా ముడిచమురు కొనుగోలు చేయడానికి మినహాయింపులను అమెరికా మరో 30 రోజులపాటు పెంచడం ఇక్కడ విశేషం.

# చేరేవారెవరురా?... నిలిచేవారెవరురా?

**హైదరాబాద్, మే 20, పెన్ పవర్:** తెలంగాణలో బీఆర్ఎస్ లో కొంత అయోమయం నెలకొంది. నేతలు ఆ పార్టీలో చేరేందుకు కూడా ముందుకు రావడంలేదు. బీఆర్ఎస్ నుంచి కల్వకుంట్ల కవిత బయటకు వచ్చి వేరే పార్టీ పెట్టడంతో కొంతదరాజకీయంగా ఇబ్బందులున్నాయని చెప్పాలి. వచ్చే ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ గెలుస్తుందన్న నమ్మకం లేకపోవడం వల్లనే చేరికలు లేవని ప్రత్యర్థి పార్టీలకు చెంసోషల్ మీడియాలో వార్తలు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీలో చేరికలు లేవు. అలాగని వెళ్లిపోయే వారు లేరు. కొనసాగుతున్న వారు కూడా పెద్దగా అందరూ యాక్టివ్ గా లేకపోవడం కూడా చర్చనీయాంశమైంది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి రెండున్నరేళ్లు గడుస్తుంది. సహజంగా అధికార పార్టీపై వ్యతిరేకత ఉంటుంది కనుక బలమైన అపోజిషన్ పార్టీలో చేరే వారు ఎక్కువగా ఉంటారు. ఇంత ముందుగా ఎందుకంటే వచ్చే ఎన్నికల్లో తమకు టిక్కెట్ కన్ఫర్మ్ చేసుకోవడం కోసం ముందుగానే వచ్చి చేరతారు. ఇటీవల జీవన్ రెడ్డి చేరికను కొందరు ఉదహరించవచ్చు. కానీ కాంగ్రెస్ లో తనకు సరైన ప్రాధాన్యత లభించకపోవడం వల్లనే జీవన్రెడ్డి బీఆర్ఎస్ లో చేరారు కాని, లేకపోతే ఆయన కూడా చేరే వారు కారన్నది అందరూ ఒప్పుకుని తీరాల్సిన నిజం. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ లో ఏదో ఒక పదవి దక్కి ఉంటే చేరే వారా? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయిన వెంటనే పది మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ను వదిలి కాంగ్రెస్ లో చేరారు. ఆ తర్వాత ఎవరూ చేరలేదని ఆ పార్టీ నేతలు కొంత సర్ది చెప్పుకుంటున్నా.. కొత్తగావచ్చి చేరే నేతలేరన్నదే ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు. ఉప ఎన్నికలు అన్నింటిలోనూ ఓటమి చవి చూసిన ఆ పార్టీపై నమ్మకం లేకపోవడంతో పాటు పార్టీ అధినేత కేసీఆర్ బయటకు రాకపోవడం కూడా ఒక కారణమని అని అంటున్నారు. కేటీఆర్, హరీశ్ రావులు ఎంతగా ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్నప్పటికీ కేసీఆర్ కు వచ్చిన మైలేజీ రాదన్నది వాస్తవమని పార్టీ సీనియర్ నేతలే అభిప్రాయపడుతున్నారు.ఇప్పటి వరకూ అనేక నియోజకవర్గాల పరిధిలోని నాయకులు కూడా చేరికలను ప్రోత్సహించడం లేదన్న అభిప్రాయమూ ఉంది. మొత్తం మీద బీఆర్ఎస్ లో చేరేవారు లేరు. వెళ్లేవారు లేరు. కొత్త ముఖాలకుకనిపించేందుకు అవకాశమే కనిపించడం లేదు.

# వైసీసీలో కాపు నేతల యాక్టివ్

**విజయవాడ, మే 20 పెన్ పవర్:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక వింత వాతావరణం కనిపిస్తోంది. ఆ పార్టీ అధికారంలో ఉండగా పదవులు, ఆర్థికంగా లాభ పొందిన వారిలో రెడ్డి సామాజిక వర్గం నేతలు అధికం. కానీ ఇప్పుడు ఆ పార్టీకి ఓటమి ఎదురైన తర్వాత పూర్తిగా సామాజిక వర్గం నేతలు సైలెంట్ అయ్యారు. జగన్ ఎంతవరకు కాపు నేతలతో రాజకీయం చేస్తున్నారు. తమ వారిని మాత్రం రక్షించుకునే పనిలో ఉన్నారు. ఈ రాజకీయం తెలియక వైసీపీలో కాపు నేతలు జగన్ చట్రంలో ఇరుక్కుపోతున్నారు. ఆర్థికంగా, రాజకీయంగా ప్రయోజనాలు రెడ్డి సామాజిక వర్గం నేతల వైతే.. కేసులతోపాటు వివాదాస్పద ముద్ర కాపు నేతలకు దక్కుతోంది. ఇది ఎంత మాత్రం కాపు నేతలు గ్రహించడం లేదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో..వైసీపీ ప్రభుత్వంలో సకల శాఖామంత్రిగా ఉండేవారు సజ్జల రామకృష్ణారెడ్డి. రాజ్యసభ సభ్యుడితో పాటు టీటీడీ చైర్మన్ పదవి అనుభవించారు వైవి సుబ్బారెడ్డి. ఉత్తరాంధ్రకు సమన్వయకర్తగా ఉంటూ.. బాగానే వెనకేసుకున్నారు విజయసాయిరెడ్డి. అమరావతి పై విషం కక్కుతూ అడుగడుగునా అడ్డుకున్నారు ఆళ్ల రామకృష్ణారెడ్డి. రాయలసీమను తన కనుసైగతో శాసించారు పుంగనూరు పెద్దిరెడ్డి. తాడిపత్రిలో సవాల్ చేస్తూ నిలిచారు కేతిరెడ్డి పెద్దారెడ్డి. గుడ్ మార్నింగ్ ధర్మవరం అంటూ హడావిడి చేసేవారు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి. లిక్కర్ స్కాంతో ఎంతో కొంత వెనుకేసుకున్నారు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. ఇలా చెప్పుకుంటూ పోతే రెడ్డి సామాజిక వర్గమే సింహభాగం లబ్ది పొందింది. అయితే ఇప్పుడు ఓటమి ఎదురు కావడంతో వారంతా సైలెంట్ అయ్యారు.రెడ్డి సామాజిక వర్గం వెళ్లిపోవడంతో కాపు సామాజిక వర్గంతో రాజకీయం చేస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. ఇది గ్రహించక కాపు నేతలు రెచ్చిపోతున్నారు. అంబటి రాంబాబు, పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్,బొత్స సత్యనారాయణ లాంటి వారితో రాజకీయాలు చేస్తున్నారు. మధ్యలో విడదల రజిని, జోగి రమేష్ లాంటి వారితో మాట్లాడిస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయిస్తున్నారు. వీరు సైతం జగన్ ఎంత చెబితే అంతా అన్నట్టు వ్యవహరిస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అధికారాన్ని, పదవులను, ఆర్థిక ప్రయోజనాలను పంచుకున్న వారు మాత్రం ఇటువైపు చూడడం లేదు. అయితే ఇందులో జగన్ కుల ప్రయోజనం ఉంది. అది గ్రహించలేకపోతున్నారు వైసీపీలో ఉన్న కాపు నేతలు. తాము బాధితులుగా జగన్ చేతిలో మారిన వారు.. కాపులు అన్యాయానికి గురైపోతున్నారు అంటూ గగ్గోలు పెడుతున్నారు. ఇది ఎంత మాత్రం మంచిది కాదు.



**గెలుపు ధీమా...**
ఏపీలో తప్పకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా భావిస్తోంది.. అయితే అది ఎలా? ఆ పార్టీకి తెలియాలి. ఎందుకంటే ఆ పార్టీ ప్రజా పోరాటాలు చేయడం లేదు. శాసనసభకు వెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం లేదు. గట్టిగా ప్రశ్నించడం లేదు కూడా. పోనీ పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపుతున్నారా అంటే అదీ లేదు. నిన్న పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేశారు. కానీ చాలా నియోజకవర్గాల్లో అసలు ఈ ఆందోళన కార్యక్రమాలు కనిపించలేదు. పెద్ద పెద్ద నేతలు అంతా ముఖం చాటేసారు. అయినా సరే అధికారంలోకి వచ్చేస్తాం అన్న ప్రకటనలు మాత్రం విపరీతంగా వినిపిస్తున్నాయి. అసలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రస్థానం పరిశీలిస్తే 2014 నుంచి 2019 మధ్య ఓకే.. 2019లో అధికారంలోకి వచ్చాక 2024 ఎన్నికలను టార్గెట్ చేసుకొని సంక్షేమ పథకాలను విచ్చలవిడిగా అమలు చేసేసింది. అభివృద్ధిని వదిలేయడంతో ప్రజలు దానిని ఒక నిర్లక్ష్యంగా గుర్తించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించారు. ప్రజలు ఎలా భావించి కూటమికి అధికారం కట్టబెట్టారో.. అదే మాదిరిగా పాలన సాగుతోంది.ఒకవైపు కూటమిపాలనను పరిశీలిద్దాం. అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతోంది. దానిపై విషం చిమ్ముతుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ. ఇంకోవైపు పోలవరం నిర్మాణం జరుగుతోంది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఉత్తరాంధ్ర ఐటీ హబ్ గా మారుతుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు రాయలసీమకు పెద్ద ఎత్తున వస్తున్నాయి. తయారీ రంగ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయి. రాష్ట్రం లో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందుతున్నాయి. అదే సమయంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారుల వేటనిషేధ భృతి, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్.. ఇలా ప్రధాన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. ప్రజల్లో సంతృప్తి శాతం కనిపిస్తోంది. గ్రామాల్లో అభివృద్ధి జరుగుతోంది. ఇన్ని జరిగాక కూడా తాము అధికారంలోకి వచ్చేస్తాం అంటూ పగటి కలలు కంటోంది వైయస్సార్ కాంగ్రెస్.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభకు వెళ్లడం లేదు. ప్రజా సమస్యలను ప్రస్తావించే అవకాశం కోల్పోయారు. జగన్మోహన్ రెడ్డి ప్రజల మధ్యకు రావడం లేదు. వస్తేగిస్తే ఆ పార్టీ నేతల అరెస్టు సమయంలో పరామర్శలకు వస్తున్నారు. ప్రజా పోరాటాల్లో పాల్గొనడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పై ఉన్న కోపంతో అమరావతిని పడకేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను అస్తవ్యస్తం చేశారు. అభివృద్ధి లేకుండా సంక్షేమ పథకాలతో మరోసారి అధికారంలోకి రావాలని భావించారు. అది మొన్నటి ఎన్నికల్లో వికటించిన ఆయన గుర్తించలేకపోయారు. ఇప్పటికీ అదే ధోరణితో ముందుకు వెళ్తున్నారు. అయినా అధికారం వచ్చేస్తుంది అంటూ ధీమాతో ఉన్నారు. అది ఎంత మాత్రం తగదు కూడా..

# రాజకీయాల్లోకి మౌనిక...

**కర్నూలు మే 20, పెన్ పవర్:**
నంద్యాల రాజకీయ గడ్డపై మరో భూమా వారసురాలి గర్జన వినిపించబోతోంది. దివంగత భూమా నాగిరెడ్డి రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుని, ఇప్పటికే ప్రజాక్షేత్రంలో చురుగ్గా ఉంటున్న భూమా మౌనిక రెడ్డి నేరుగా ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు టాలీవుడ్ హీరో, ఆమె భర్త మంచు మనోజ్ స్పష్టం చేశారు. భూమా కుటుంబం నుంచి మరో కీలక నాయకురాలు అసెంబ్లీ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. మంచు మనోజ్ భార్య భూమా మౌనిక రెడ్డి రాబోయే ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు వెలువడిన అధికారిక ప్రకటన ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఈ దంపతులు కలిసి ప్రారంభించిన ఐక్య ధైర్య సేన సమితి కేవలం సేవా కార్యక్రమాలకే పరిమితమని చెబుతూనే, మౌనిక రాజకీయ అరంగేట్రంపై మనోజ్ క్లారిటీ ఇచ్చారు. దీంతో భూమా నాగిరెడ్డి ఆశయ సాధన కోసం మౌనిక ప్రత్యక్ష రాజకీయాల్లో తనదైన ముద్ర వేయబోతున్నట్లు స్పష్టమవుతోంది. భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డిల ద్వితీయ కుమార్తె మౌనికకు రాజకీయాలు కొత్తేమీ కాదు. భూమా నాగిరెడ్డి మరణం తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో తన సోదరి భూమా అఖిలప్రియ విజయం కోసం గర్భిణీగా ఉండి కూడా ఆమె చేసిన పాదయాత్ర, ప్రసంగాలు అప్పట్లో అందరినీ ఆకట్టుకున్నాయి. మౌనికలో ఉన్న వాగ్ధాటి, ప్రజలతో మమేకమయ్యే నైజం భూమా అనుచరుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. కేవలం ఒక సెలబ్రిటీ భార్యగానే కాకుండా, కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు అండగా నిలిచే ధైర్యవంతురాలిగా ఆమెకు పాత నంద్యాల జిల్లాలో మంచి గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో భూమా అఖిలప్రియ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే మౌనిక రెడ్డి మాత్రం కేవలం తన సోదరి వెనుక ఉండిపోయే పాత్రకు భిన్నంగా, సొంతంగా తన రాజకీయ భవితవ్యాన్ని నిర్మించుకోవాలని భావిస్తున్నారు. తన తండ్రికి కంచుకోట లాంటి నంద్యాల నియోజకవర్గం లేదా సమీప ప్రాంతాల్లో ఆమె పోటీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకోవడానికి ఐక్య ధైర్య సేన ద్వారా ఆమె చేస్తున్న పర్యటనలు ఎన్నికల ముందు బలమైన పునాదిగా మారుతున్నాయి.మౌనిక పోటీ చేయడం ఖాయమని మనోజ్ ప్రకటించినప్పటికీ, ఏ పార్టీ నుంచి బరిలోకి దిగుతారనే విషయాన్ని మాత్రం సస్పెన్స్‌గా ఉంచారు. కుటుంబ గౌరవాన్ని కాపాడుతూ, ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చే ఏ పక్షం వైపు అయినా మొగ్గు చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. భూమా మౌనిక రెడ్డి రాకతో నంద్యాల, ఆళ్లగడ్డ పాలిటిక్స్ మరింత ఆసక్తికరంగా మారబోతున్నాయి. సోదరి అఖిలప్రియతో కలిసి పని చేస్తారా లేక స్వతంత్రంగా తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకుంటారా అన్నది వేచి చూడాలి.

# జెన్ జీ కోసం పాపులేషన్ పాలసీ

**విజయవాడ, మే 20, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన పాపులేషన్ పాలసీ ఇప్పుడు దేశవ్యాప్త చర్చకు, విమర్శలకు కేంద్రబిందువుగా మారింది. జనాభా నియంత్రణ నుంచి జనాభా పెంపు వైపు ఆయన తీసుకున్న ఈ యూ-టర్న్ వెనుక బలమైన ఆర్థిక కారణాలు ఉన్నప్పటికీ, సామాజికంగా మాత్రం అది తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. రాజకీయంగా తక్షణ లాభం లేని, పైగా వివాదాస్పదమైన ఈ అంశాన్ని ఆయన పదే పదే ప్రస్తావిస్తూ విమర్శలకు గురవుతున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో జననాల రేటు ప్రమాదకరంగా పడిపోతోందని, ఇదే కొనసాగితే భవిష్యత్తులో పనిచేసే యువత కరువై, రాష్ట్రం వృద్ధాశ్రమంగా మారుతుందన్నది ఆయన ప్రధాన ఆందోళన. జపాన్, దక్షిణ కొరియా, చైనా వంటి దేశాలు ఇప్పుడు ఎదుర్కొంటున్న జనాభా సంక్షోభాన్ని ఉదాహరణగా చూపుతూ ఆయన మేల్కొలుపు పలుకుతున్నారు. అయితే, ఈ పిలుపునకు రాజకీయ వర్గాల నుంచి కంటే సామాజిక వర్గాల నుంచే గట్టి సెగ తగులుతోంది.చంద్రబాబు ప్రతిపాదించిన నగదు ప్రోత్సాహకాలు 3వ బిడ్డకు రూ.30 వేలు, 4వ బిడ్డకు రూ.40 వేలు ఫెమినిస్టులు , మహిళా సంఘాలు నిప్పులు చెరుగుతున్నాయి. కేవలం డబ్బు ఆశ చూపి మహిళల శరీరాలను జనాభా ఉత్పత్తి యంత్రాలు గా మార్చాలని చూడటం అప్రజాస్వామికమని వారు వాదిస్తున్నారు. పిల్లల్ని కనాలా వద్దా అన్నది దంపతుల వ్యక్తిగత నిర్ణయమని, అందులో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం సరైనది కాదని మండిపడుతున్నారు. ముఖ్యంగా గర్భధారణ, ప్రసవం వల్ల మహిళల ఆరోగ్యంపై పడే ప్రభావాన్ని ఆర్థిక ప్రోత్సాహకాలతో తూచలేమని వారు స్పష్టం చేస్తున్నారు.నేటి తరం యువ దంపతులు పిల్లల విషయంలో చాలా భిన్నంగా ఆలోచిస్తున్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు, ఆకాశాన్నంటుతున్న విద్యా, వైద్య ఖర్చుల దృష్ట్యా ఒకరిని పెంచడమే భారంగా భావిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.30 వేలు ఒక నెల పాలకు, డైపర్లకు కూడా సరిపోవు.. మరి ఆ బిడ్డ 20 ఏళ్లు పెరిగి పెద్దయ్యే వరకు అయ్యే లక్షల రూపాయల ఖర్చు ఎవరు భరిస్తారు అన్నది సామాన్యుల నుంచి వస్తున్న సూటి ప్రశ్న. ఈ ఆర్థిక వాస్తవాలను విస్మరించి కేవలం జనాభా సంతులనం కోసం పిల్లల్ని కనమనడం క్షేత్రస్థాయిలో ట్రోలింగ్‌కు దారితీస్తోంది.రాజకీయ నాయకులు సాధారణంగా తక్షణ ఓట్లు రాల్చే పథకాల గురించి మాట్లాడతారు. కానీ చంద్రబాబు ప్రతిపాదించిన ఈ జనాభా విధానం వల్ల ఆయనకు వచ్చే తక్షణ రాజకీయ లాభం సున్నా. పైగా, ఇది తీవ్రమైన విమర్శలకు, ట్రోలింగ్‌కు దారితీస్తోంది. అయినప్పటికీ ఆయన వెనక్కి తగ్గడం లేదు. చంద్రబాబు వాదనను బలపరిచే వారు కూడా లేకపోలేదు. యువత లేని దేశం మనుగడ సాగించలేదు అన్నది ఆర్థిక నిపుణుల మాట. ఒకప్పుడు జనాభాను భారంగా చూసిన మనం, ఇప్పుడు డెమోగ్రాఫిక్ డివిడెండ్ గురించి మాట్లాడుకుంటున్నాం. చంద్రబాబు సూచనలు ఈరోజు వినడానికి వింతగా ఉన్నా, మరో రెండు దశాబ్దాల తర్వాత అప్పుడు పుట్టిన పిల్లలు లేకపోతే రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీస్తుందన్నది ఆయన సిద్ధాంతం. అభివృద్ధి చెందిన దేశాలు ఇప్పుడు అనుభవిస్తున్న చేదు అనుభవాలే ఆయనకు ప్రేరణ.కేవలం పిల్లల్ని కనమని చెప్పడం కంటే, వారి పెంపకానికి అవసరమైన సామాజిక రక్షణ వ్యవస్థను ప్రభుత్వం నిర్మించాల్సిన అవసరం ఉంది. ఉచిత విద్య, మెరుగైన
వైద్యం, తల్లులకు ఉద్యోగ భద్రత వంటి అంశాలపై హామీ ఇవ్వకుండా కేవలం నగదు ప్రోత్సాహకాలు ఇవ్వడం వల్ల ఫలితం ఉండదు. అలాగే, ప్రస్తుత యువతకు ఉన్న ఆర్థిక ఆందోళనలను ప్రభుత్వం గౌరవించాలి. రాజకీయంగా లాభం లేకపోయినా, వ్యక్తిగత ఇమేజ్ దెబ్బతింటున్నా చంద్రబాబు ఈ అంశాన్ని వదలడం లేదు. ఇప్పుడు వస్తున్న ట్రోల్స్ తాత్కాలికమే కావొచ్చు, కానీ ఆయన చెప్పిన జనాభా సంక్షోభం నిజమైతే మాత్రం భవిష్యత్తులో ఆయనను గొప్ప ముందుచూపున్న నాయకుడిగా చరిత్ర గుర్తిస్తుంది.

## ఎమ్మెల్యే నుంచి కేంద్రమంత్రి పదవికి.....

**విజయవాడ, మే 20, పెన్ పవర్:** విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి పాతుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన తన వ్యాపారాల్లో తలమునకలై ఉన్నప్పటికీ తన కార్యాలయంలో ఎప్పుడూ సిబ్బందిని అందుబాటులో ఉంచుతూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు. వారంలో రెండు రోజుల పాటు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో టిక్కెట్లను ఇప్పించిన వ్యక్తి బీజేపీలో చేరి ఎమ్మెల్యే అయ్యారు. గత ఎన్నికల్లో విజయవాడ పార్లమెంటు స్థానాన్ని సుజనా చౌదరి ఆశించారు. కానీ తెలుగుదేశం పార్టీకి పొత్తులో భాగంగా వెళ్లింది. మరొకస్థానమయినా కేటాయిస్తారనుకున్నారు. కానీ చివరకు బీజేపీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి సుజనా చౌదరిని పరిమితం చేసింది. సుజనా చౌదరి పశ్చిమ నియోజకవర్గానికే పరిమితమయినా ఏ మాత్రం ఇబ్బంది పడకుండా నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నారు.టీడీపీలో ఉన్న సమయంలో రాజ్యసభ సభ్యుడిగానూ, కేంద్ర మంత్రిగానూ పనిచేసిన సుజనా చౌదరి ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నా సర్దుకుపోతున్నారు. భవిష్యత్ తనకు అనుకూలంగా మారుతుందని లెక్కలు వేస్తున్నారు. ఎలాంటి వివాదాల జోలికి పోవడం లేదు. రాష్ట్రంలో జరిగే రాజకీయ పరిణామాల పట్ల కూడా ఆయన వ్యాఖ్యానించడం లేదు. ఇటు టీడీపీకి అనుకూలంగా కానీ, అటు వైసీపీకి వ్యతిరేకంగా గాని ఎలాంటి ప్రకటనలు చేయకుండా సుజనా చౌదరి కొత్త పాలిటిక్స్ ను మొదలుపెట్టారంటున్నారు. బీజేపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రాష్ట్ర మంత్రివర్గంలో తనకు చోటు దక్కుతుందని భావించినప్పటికీ అది దక్కలేదు. కానీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని మాత్రం వదలకుండా పట్టుకుని తిరుగుతున్నారురాజకీయాల్లో వేగంగా, ఆవేశంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని సుజనా చౌదరికి తెలుసు. అందుకే సమయం కోసం వెయిట్ చేస్తున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో తొలిసారి బీజేపీ గెలిచింది. టీడీపీ ఎప్పుడూ ఇక్కడ గెలవలేదు. టీడీపీ అస్సలు గెలవని చోట విజయం సాధించిన సుజనా చౌదరి ఈసారి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారా? లేక విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారా? అన్న చర్చ కూడా జరుగుతుంది. కృష్ణా జిల్లాకు చెందిన సుజనా చౌదరికి టీడీపీలోని అన్ని నియోజకవర్గాల నేతలతో ఇప్పటికీ సత్సంబంధాలున్నాయి. పొత్తులో భాగంగా ఈసారి విజయవాడ పార్లమెంటు స్థానాన్ని తీసుకుంటే తాను కేంద్ర రాజకీయాల్లోకి వెళ్లవచ్చని సుజనా చౌదరి ఆలోచనలో ఉన్నారట. అందుకే సమయం కోసం సుజనా వెయిట్ చేస్తున్నారంటున్నారు. మరి చివరకు ఏం జరుగుతుందన్నది చూడాలి.

## చింతకాయల విజయ్ కు బిగ్ టెస్ట్.. !

**శ్రీకాకుళం, మే 20, పెన్ పవర్:** ఒకవైపు రాజ్యసభ సీటు వరిస్తోంది. మరోవైపు వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆశలు కూడా రేకెత్తుతున్నాయి. ఈ క్రమంలో యువ నాయకుడు.. అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్య న్నపాత్రుడు తనయుడు విజయ్ ఏ నిర్ణయం తీసుకోవాలని విషయంపై తర్జనభర్జనలు పడుతున్నట్టు తెలుగుదేశంలో టాక్ బలంగా వినిపిస్తోంది. గత కొన్నా ళ్లుగా ఆయనకు రాజ్యసభ స్థానం దక్కుతుందన్న ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి గత ఎన్నికల్లోనే అనకాపల్లి నుంచి పార్లమెంటుకు పోటీ చేయాలని అనుకున్నారు.. పొత్తులో కుదరకపోవడంతో నర్సీపట్నం నుంచి అసెంబ్లీకి అయినా పోటీ చేద్దాం అనుకున్నారు. రాజకీయ వాతావరణ నేపథ్యంలో అప్పట్లో సీఎం చంద్రబాబు చింతకాయల అయ్యన్నపాత్రుడు వైపే మొగ్గుచూపారు. దీంతో విజయ్‌కు అవకాశం రాలేదు. అయితే, పార్టీలో యాక్టివ్ గా ఉండడంతోపాటు యువ నాయకుడిగా ముఖ్యంగా లోకేష్ బృందంలో కూడా విజయ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయనను రాజ్యసభకు పంపిస్తారని పెద్ద ఎత్తున ప్రచారం అయితే జరిగింది. ప్రస్తుతం కూడా అదే ప్రచారం జరుగుతోంది. త్వరలోనే నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. రెండు స్థానాలను టిడిపి తన అభ్యర్థులను ఎంపిక చేస్తుంది. దీంతో ఒకటి అయ్యన్నపాత్రుడు తనయుడికి ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. కానీ, మరోవైపు వచ్చే ఎన్నికల్లో విజయ్ నర్సీపట్నం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని కూడా అంటున్నారు. మరి ఈ రెండిట్లో ఏది తీసుకుంటారు.. వచ్చే ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉంటారా.. లేకపోతే రాజ్యసభకు వెళ్తారా అనేదానిపై పార్టీలో గట్టిగా చర్చ మొదలైంది. విజయ్ రాజ్యసభకు కాకుండా వచ్చే ఎన్నికలకు ప్రిపేర్ చేసే వ్యూహం ఉందని పార్టీ సీనియర్ వర్గాలు చెబుతున్నాయి. యువ నాయకుడు, ఉత్సాహవంతుడు రాజ్యసభకు వెళ్లడం కన్నా వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేయడం ద్వారా మేలు జరుగుతుందని మెజారిటీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే విషయంపై పార్టీ అధినేత కూడా సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. మొత్తంగా ఈ వ్యవహారం ప్రస్తుతం టిడిపిలోనూ రాజకీయ వర్గాల్లోనూ ఆసక్తిగా మారింది. అయితే ఇంత జరుగుతున్నా అయ్యన్నపాత్రుడు మాత్రం మౌనంగా ఉన్నారు. ఏం జరిగితే అదే జరుగుతుంది అన్నట్టుగా ఆయన చూస్తూ మౌనంగా పాటిస్తున్నారు. మరి వాస్తవానికి విజయ్ అసెంబ్లీ ఎన్నికలకు పోటీ చేయడమే మంచిది అన్న అభిప్రాయం స్థానికంగా వినిపిస్తుండడం గమనార్హం.

## విశాఖ తూర్పులో టీడీపీ మార్క్ మార్పు

**విశాఖపట్టణం మే 20, పెన్ పవర్:** విశాఖ జిల్లా ఏర్పడిన తరువాత స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళ పాటు ఎన్నికలు జరిగాక వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అతి కొద్ది మంది నేతలలో ఆయన కూడా ఒకరుగా ఉన్నారు.విశాఖ తూర్పు నియోజకవర్గం 2009లో ఏర్పాటు అయిన దగ్గర నుంచి వరసబెట్టి టీడీపీ గెలుస్తూ వస్తోంది. ఇప్పటికి నాలుగు సార్లు ఎన్నికలు జరిగితే అన్ని సార్లూ టీడీపీ తరఫున గెలిచిన ఏకైక ఎమ్మెల్యేగా వెలగపూడి రామక్రిష్ణబాబు ఉన్నారు. ఆయన ఈసారితో ఏకంగా 20 ఏళ్ళ పాటు ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని పాలించిన నేతగా రికార్డు క్రియేట్ చేస్తున్నారు. విశాఖ జిల్లా ఏర్పడిన తరువాత స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళ పాటు ఎన్నికలు జరిగాక వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అతి కొద్ది మంది నేతలలో ఆయన కూడా ఒకరుగా ఉన్నారు. అయితే ఆయనకు సామాజిక సమీకరణల కారణంగా మంత్రి పదవి అయితే దక్కలేదు. మరో వైపు చూస్తే ఆయన తన వారసుడిని వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉంచారు. ఇదిలా ఉంటే ఈ మధ్య జరిగిన జిల్లా పార్టీ ఎమ్మెల్యేల సమీక్షా సమావేశంలో అధినేత చంద్రబాబు తూర్పు నియోజకవర్గాన్ని ఉద్దేశించి కొన్ని కీలకమైన కామెంట్స్ చేశారు. అవి ఇపుడు పార్టీలోనూ రాజకీయంగానూ చర్చగా ఉన్నాయని అంటున్నారు. వెలగపూడికి ఓపిక తగ్గింది అంటూ అధినాయకత్వం కామెంట్స్ చేసింది అని ప్రచారం సాగుతోంది. దాంతో పాటుగా తూర్పులో బలంగా ఉన్న సామాజిక వర్గం యాదవులను కూడా కలుపుకుని పోవాలని సూచించినట్లుగా తెలుస్తోంది. దాంతో తూర్పు మీద హైకమాండ్ ఫుల్ ఫోకస్ పెట్టిందని అర్థం అవుతోంది అని అంటున్నారు. ఈ మధ్య టీడీపీ రాష్ట్ర జాతీయ కమిటీల నియామకంలో తూర్పు నియోజకవర్గం నుంచి వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ కి కీలక పదవి దక్కింది. అక్కడ ఎమ్మెల్యేగా ఉన్న సీనియర్ నేత వెలగపూడికి అయితే ఏ పదవీ ఇవ్వలేదు. ఆయన వారసుడు కుమారుడు అయిన యువ నేతకు కూడా స్థానం కల్పించలేదు. దాంతో తూర్పు లో మార్పు ఖాయమా అన్న చర్చ పెద్ద ఎత్తున సాగుతోంది. ఇక ప్రణవ్ గోపాల్ అయితే మంత్రి నారా లోకేష్ టీం లో ఉన్నారని అంటున్నారు. అందుకే ఆయనకు ఎంతో ప్రతిష్టాత్మకమైన వీఎంఆర్డీఏ చైర్మన్ పదవిని కట్టబెట్టడమే కాకుండా మరోసారి కూడా పొడిగించి కొనసాగిస్తున్నారు అని గుర్తు చేస్తున్నారు. ఇపుడు పార్టీలో కూడా కీలకం చేస్తున్నారు అంటే వచ్చే ఎన్నికల్లో తూర్పు అసెంబ్లీ నుంచి ఆయనని పోటీ చేయిస్తారా అన్న చర్చ సాగుతోంది.మరో వైపు తూర్పులో అత్యధిక శాతం బీసీలు ఉన్నారు. వారంతా తమకు ఎమ్మెల్యే సీటు కేటాయించాలని కోరుతున్నారు. యాదవ సామాజిక వర్గం అయితే గాజువాకతో పాటు తూర్పు కూడా ఇవ్వాలని అపుడే సమ న్యాయం అవుతుందని వాదిస్తోంది. దాంతోనే యాదవులను కూడా కలుపుకుని పోవాలని హైకమాండ్ సూచించినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఒకవేళ సామాజిక సమీకరణలను పరిగణనలోకి తీసుకుంటే యాదవుల నుంచి కూడా సమర్థులైన నాయకులు టీడీపీకి ఉన్నారని గుర్తు చేస్తున్నారు. మొత్తం మీద చూస్తే 2029 లో సీట్లు కనుక పెరగకపోతే మాత్రం టీడీపీలో భారీ మార్పు ఉంటుందని అంటున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న వెలగపూడి హవా సాగుతున్నప్పటికీ పార్టీదే అంతిమ నిర్ణయం కాబట్టి ఏమి జరుగుతుందో చూడాల్సి ఉందని అంటున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# E30 ఇథనాల్ పెట్రోల్.. కార్లు, బైకుల మైలేజీ గోవిందా?




**హైదరాబాద్ పెన్ పవర్:** పెట్రోల్ లో 30 శాతం ఇథనాల్ కలిపేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చమురు సంక్షోభం నేపథ్యంలో ముడిచమురు దిగుమతుల భారం తగ్గించుకోవడంతోపాటు దేశీయ జీవన ఇంధన రంగాన్ని ప్రోత్సహించడానికి కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) వెల్లడించింది. ప్రస్తుతం పెట్రోల్ లో 20 శాతం ఇథనాల్ బ్లెండింగ్ చేస్తున్నారు. అంతర్జాతీయ పరిణామాలతో 30 శాతం బ్లెండింగ్ చేసేందుకు కేంద్రం అనుమతించినట్లు చెబుతున్నారు. దీనివల్ల ప్రస్తుతం ఉన్న పాత వాహనాల ఇంజిన్లపై తీవ్ర ప్రభావం పడుతుందని, మైలేజీ సమస్యలతోపాటు ఇంజిన్ లైఫ్ దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్ లో 30 శాతం ఇథనాల్ బ్లెండింగ్ వల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవ్వడమే కాకుండా, కాలుష్యం తగ్గుతుందని, చెరకు, మొక్కజొన్న రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని చెబుతున్నారు. కానీ, పాత వాహనాల విషయంలో మాత్రం తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని అంటున్నారు. 2025 తర్వాత తయారైన వాహనాల ఇంజిన్లకు ఎలాంటి ఇబ్బంది ఉండదని, పాత వాహనాలు మాత్రం కొత్త పెట్రోల్ మిశ్రమానికి తగ్గట్టుగా మార్పులు చేసుకోవాల్సివుంటుందని అంటున్నారు.

**ఇథనాల్ ఉత్పత్తి ఎలా?**

చెరకు ప్రాసెసింగ్ లో ఇథనాల్ ఉత్పత్తి అవుతుందని చెబుతున్నారు. దీనిని శిలాజ ఇంధన వినియోగంగా ఉపయోగిస్తారని అంటున్నారు. కార్బన్ ఉద్గారాలను తగ్గించే లక్షణం ఉండటంతో 2022 నుంచి పెట్రోల్ లో ఇథనాల్ మిశ్రమం కలుపుతున్నట్లు చెబుతున్నారు. తొలుత పది శాతం ఇథనాల్ కలిపేవారని, దీనివల్ల ప్రయోజనాలు అధికంగా ఉండటం వల్ల క్రమంగా పెంచుకుంటూ వెళుతున్నారని నిపుణులు వివరిస్తున్నారు. 2001లో పైలెట్ ప్రాజెక్టుగా ఇథనాల్ కలపడాన్ని కేంద్రం పరిశీలించింది. 2022 జూన్ నెలలో తొలుత పదిశాతం కలిపింది. 2030 నాటికి 20 శాతం మిశ్రమాన్ని కలపాలని లక్ష్యంగా పెట్టుకున్నా, అంతర్జాతీయ పరిణామాలతో 2025లోనే 20 శాతం బ్లెండింగ్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు. దీంతో మనదేశంలో చాలా మంది ఒరిజనల్ ఎక్విప్మెంట్ తయారీదారులు (ఓఈఎం) ఇప్పటికే ఈ20 ఫ్యూయెల్ కంప్లైంట్ ఇంజిన్ లతో వాహనాలను అప్డేట్ చేశారు. పెట్రోల్ తో పోలిస్తే ఈ20 పెట్రోల్ తో నడిచే వాహనాల మైలేజీ కొంచెం తగ్గుతుందని అధికారిక వర్గాలే చెబుతున్నాయి. మరోవైపు ఇథనాల్ కూడా తినివేయు స్వభావం కలిగి ఉంటుందని చెబుతున్నారు. ఇది వాతావరణంలోని తేమను గ్రహించడం వల్ల కొన్ని పదార్థాలతో ప్రతిచర్య జరిగి తుప్పు పడుతుందని అంటున్నారు. వాహనాల్లో ఇథనాల్ ఎక్కువసేపు విడుదలైతే ఫ్యూయెల్ ట్యాంకులు, సీల్స్, గాస్కెట్లు, ఇంధన లైన్లు వంటి రబ్బరు, ప్లాస్టిక్ భాగాలు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ30కి వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే పెట్రోల్ లో ఇథనాల్ మిశ్రమం కలపాలనే నిర్ణయం వల్ల రైతులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని అంటున్నారు.

# సుప్రీం సంచలన నిర్ణయం.. కులాల లెక్కలకు అడ్డుతొలగిపోయినట్లే...



**హైదరాబాద్ పెన్ పవర్:** జనగణనలో కులగణనపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కులగణన మినహాయించేలా ఆదేశాలు ఇవ్వాలని దాఖలైన పిటిషన్ ను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. విధానపరమైన నిర్ణయాల్లో కోర్టు జోక్యం చేసుకోదని స్పష్టం చేసింది. సంక్షేమ పథకాల రూపకల్పనకు కులాల జనాభా కూడా కీలకమని అభిప్రాయపడింది. జనగణన సందర్భంగా కులగణనను దుర్వినియోగం చేసే వీలుందని దాఖలైన పిల్ పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారించింది. ప్రభుత్వ విధాన నిర్ణయాలలో జోక్యం చేసుకోలేమని తేల్చిచెబుతూ పిల్ ను కొట్టివేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. సుప్రీం తీర్పుతో త్వరలో జరగబోయే జనగణనలో కులాల సమాచారాన్ని సేకరించేందుకు లైన్ క్లియర్ అయిందని అంటున్నారు. జనగణనలో భాగంగా ప్రస్తుతం గృహ గణన జరుగుతోంది. ఇది పూర్తయిన తర్వాత అక్టోబరు నుంచి వచ్చే ఏడాది మార్చి వరకు జనాభా లెక్కల ప్రక్రియ కొనసాగుతుందని చెబుతున్నారు. రాష్ట్రాల వారీగా చేపట్టే ఈ ప్రక్రియను వచ్చే ఏడాది మార్చినాటి పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం గతంలో ఉత్తర్వులు జారీ చేసింది. చివరిగా మన దేశంలో 2011లో జనగణన చేపట్టారు. 2021లో జనాభా లెక్కలు సేకరించాల్సివున్నప్పటికీ, కోవిడ్-19 కారణంగా చేయలేకపోయారు.

ఇక ప్రస్తుతం జనగణనకు సిద్ధమైన ప్రభుత్వం కులగణన చేయాలని నిర్ణయించిందని అంటున్నారు. మన దేశంలో స్వాతంత్ర్యం రాక ముందు జనాభా లెక్కలతోపాటు కుల గణన చేసేవారని చెబుతున్నారు. బ్రిటీష్ పాలనలో 1881 నుండి 1931 వరకు ప్రతి పదేళ్లకు ఒకసారి జరిగిన జనాభా లెక్కల్లో కులాల వారీగా వివరాలను సేకరించేవారని అంటున్నారు. 1931లో జరిగిన జనాభా లెక్కలే దేశంలో చిట్టచివరి పూర్తిస్థాయి కుల గణనగా చెబుతున్నారు. 1941లో డేటా సేకరించినప్పటికీ, రెండో ప్రపంచ యుద్ధం కారణంగా దాన్ని ప్రచురించలేదు. దీంతో 1931 నాటి కుల గణన సమాచారమే అధికారికంగా ఉందని అంటున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951 నుండి కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కల్లో కేవలం ఎస్సీ, ఎస్టీ వర్గాల గణాంకాలను మాత్రమే సేకరిస్తూ వస్తోందని చెబుతున్నారు. సమాజంలో కుల వ్యవస్థ మరింత బలీయం కాకూడదనే ఉద్దేశంతో ఇతర కులాల లెక్కింపును నిలిపివేసినట్లు అధికార వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. అయితే ఇటీవల కాలంలో బీసీ రిజర్వేషన్ల పెంచాలని డిమాండ్లు ఎక్కువ అవుతున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ప్రతిపక్షాలు, ప్రాంతీయ పార్టీలు కుల గణన జరపాల్సిందేనని ఒత్తిడి తెస్తున్నాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా దేశ సామాజిక సమగ్రతను దృష్టిలో ఉంచుకుని వేర్వేరు సర్వేల కంటే ప్రధాన జనాభా లెక్కల్లోనే కులగణన చేర్చడం సురక్షితమని భావించింది. అయితే కోర్టులో పిల్ దాఖలు అవడంతో కులగణనపై సందేహాలు మొదలయ్యాయి. తాజాగా సుప్రీం ఆ పిల్ ను కొట్టివేయడంతో కులగణనకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లైందని అంటున్నారు.

# దేశంలోనే తొలిసారి.. లంచగొండిని పట్టిస్తే లక్ష బహుమతి.. జవీ విజయ్ గేమ్ ఛేంజర్!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశంలో లంచగొండితనం లేని ఒక రాష్ట్రాన్ని చూపించండి అంటే పెదవి విరిచేయడం ఖాయం. దేశంలోనే అత్యంత ప్రతిభావంతంగా పనిచేసే ప్రగతిశీల రాష్ట్రాల్లో ఒకటిగా పేరున్న తమిళనాడులో ప్రభుత్వ శాఖల్లో అవినీతి, అక్రమాలపై తరచూ ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యవస్థాగత లోపానికి చరమగీతం పాడేందుకు తాజాగా ఎన్నికైన తమిళనాడు నూతన ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ అత్యంత సాహసోపేతమైన నిర్ణయంతో రంగానికి దిగారు. రాష్ట్ర పరిపాలనలో అవినీతిని మూలాల నుంచి ఉఖేడించి వేయడమే లక్ష్యంగా సరికొత్త సంస్కరణలకు ఆయన శ్రీకారం చుట్టారు. దేశంలోనే మొదటిసారిగా, ఏ ప్రభుత్వ అధికారైనా లంచం అడిగితే వారిని పట్టిచ్చిన పౌరులకు ఏకంగా రూ.1 లక్ష నగదు బహుమతిని అందించే వినూత్న విప్లవాత్మక కార్యక్రమాన్ని విజయ్ సర్కారు ప్రతిపాదించింది.

అవినీతి నిరోధక శాఖకు పూర్తి అధికారాల్ని దఖలు పరుస్తూ.. ప్రతిష్ఠాత్మక పథకాన్ని బలోపేతం చేసారు సీఎం విజయ్. సామాన్య పౌరుడిని ఏ అధికారి అయినా లంచం లేదా ఆర్థిక ప్రయోజనాలు ఆశించి వేధిస్తే.. బాధితులు నేరుగా ఈ విభాగానికి ఫిర్యాదు చేయవచ్చు. అధికారులు డిమాండ్ చేసిన లంచం మొత్తం కేవలం రూ. 1000 లేదా అంతకంటే తక్కువ ఉన్నా కానీ.. పౌరులు నిరభ్యంతరంగా సమాచారం అందించి లక్ష రూపాయల రివార్డును సొంతం చేసుకోవచ్చు. దీనికోసం బాధితులు తాము ఎదుర్కొన్న లంచం డిమాండ్‌కు సంబంధించిన స్పష్టమైన వీడియో ఆధారాన్ని సమర్పిస్తే సరిపోతుందని.. తద్వారా ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా మార్చామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నా.. క్షేత్రస్థాయిలో దీని విజయానికి కొన్ని సవాళ్లు అధిగమించాల్సి ఉంది. ఇటువంటి భారీ రిస్క్‌తో కూడిన పనుల్లో సాక్ష్యాలు సేకరించే సాధారణ పౌరుల పేర్లు, వారి వ్యక్తిగత డేటాను ప్రభుత్వం పూర్తిగా రహస్యంగా ఉంచడం అత్యంత ఆవశ్యకమని సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే అవినీతి తిమింగలాలపై పోరాటంలో పౌరుల భద్రతే అన్నిటికంటే పెద్ద బహుమతి. మరోవైపు నేటి కాలంలో బ్యూరోక్రాట్లు నేరుగా లంచం అడగకుండా పౌరులు విసిగిపోయి వారే డబ్బులు ఇచ్చేలా సంక్లిష్టమైన పేపర్‌వర్క్‌తో మానసిక నరకం చూపిస్తారని.. ఇటువంటి పరోక్ష అవినీతి మార్గాలకు కూడా ముఖ్యమంత్రి విజయ్ తగిన పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

అవినీతిపై ఉక్కుపాదం మోపడంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రజా సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ విజయ్ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుంటే...హ్యాట్సాఫ్ టు జవీ విజయ్ అంటూ ప్రజలు నినదిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేదల ఆకలి తీరుస్తూ.. అత్యంత రాయితీ ధరలకే నాణ్యమైన భోజనం అందించే 600కు పైగా ప్రభుత్వ -అమ్మ క్యాంటీన్ల- మౌలిక వసతులను, ఆహార రుచిని తక్షణమే మెరుగుపరచాలని సీఎం విజయ్ ఆదేశించారు. చెన్నై కార్పొరేషన్ లోనే 382 అమ్మ క్యాంటీన్లను ప్రారంభించగా, ఇతర ప్రాంతాలలో మరో 236 అమ్మ క్యాంటీన్లను నడుపుతున్న ప్రభుత్వం.. వీటిని ఆధునీకరించేందుకు అవసరమైన ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ఈ సంక్షేమ ప్రస్థానం గత వైభవానికి ప్రస్తుత అవసరాలకు అద్దం పడుతోంది. నాడు 2013లో మాజీ ముఖ్యమంత్రి, ఏఐఏడీఎంకే అధినేత్రి జె. జయలలిత (అమ్మ) ప్రారంభించిన ఈ చారిత్రక అమ్మ క్యాంటీన్ల వ్యవస్థను ప్రస్తుత ప్రభుత్వం గౌరవిస్తూ మరింత బలోపేతం చేస్తుండటం విశేషం. దీనితో పాటు గత డీఎంకే ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన 1.3 కోట్ల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 1000 నెలవారీ ఆర్థిక సహాయాన్ని అందించే పథకాన్ని కూడా విజయ్ సర్కారు విజయవంతంగా కొనసాగిస్తూ నిధులు జమ చేసింది. ఒకవైపు ప్రజాదరణ పొందిన పాత పథకాలను కొనసాగిస్తూనే.. మరోవైపు -లంచం ఇస్తే లక్ష రివార్డు- వంటి గేమ్ ఛేంజర్ నిర్ణయంతో అవినీతి రహిత పాలనను అందిస్తున్న సీఎం విజయ్.. తమిళనాడు రాజకీయ చరిత్రలోనే అత్యంత ప్రభావవంతమైన ముఖ్యమంత్రిగా నిలిచిపోయే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ఇక WFH అంటే హ్యాపీ కాదు... జాబ్ సెక్యూరిటీపై ఉద్యోగుల గుబులు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐటీ ఉద్యోగులకు ఒకప్పుడు 'వర్క్ ఫ్రమ్ హోమ్' (WFH) అంటే ఎంతో ఇష్టమైన పని. హ్యాపీగా ఇంట్లో కూర్చుని పనిచేసుకోవచ్చని పండగ చేసుకునేవారు. కానీ, ఇంటర్నేషనల్ సోషల్ మీడియా దిగ్గజం 'మెటా' ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి 7000 మందిని ఉద్యోగాల నుంచి తీసేస్తూ వాడిన ఒక క్లెవర్ స్ట్రాటజీ ఇప్పుడు అందరినీ వణికిస్తోంది. ఇకపై కంపెనీల నుంచి వర్క్ ఫ్రమ్ హోమ్ మెయిల్ వస్తే సంతోషపడాలో లేక ఉద్యోగం ఊడుతుందేమోనని గుబులు పడాలో తెలియని పరిస్థితి వచ్చింది. ఆ వివరాలు చూద్దాం..

**కార్పొరేట్ కంపెనీల మైండ్ గేమ్:**

సాధారణంగా ఆఫీసులో అందరూ ఉన్నప్పుడు ఎవరికైనా లేఆఫ్ ఆర్డర్ ఇస్తే, ఉద్యోగులంతా ఒకటై గొడవ చేసే అవకాశం ఉంటుంది. క్యాంపస్‌లో వందల మంది ఒక్కసారిగా నిరసనలు తెలిపితే మీడియాలో కంపెనీ బ్రాండ్ ఇమేజ్ పాడవుతుంది. ఇక అందుకే మెటా లాంటి టాప్ కంపెనీలు ఇప్పుడు ఒక సైకలాజికల్ స్ట్రాటజీని వాడుతున్నాయి. ఎవరికీ అనుమానం రాకుండా ముందే 'ఇంటి నుంచే పనిచేయండి' అని చెప్పి, ఆ తర్వాత ఫోన్ లేదా మెయిల్ ద్వారా పింక్ స్లిప్ చేతిలో పెడుతున్నాయి. ఆఫీసు వాతావరణం ప్రశాంతంగా ఉంచడానికే ఈ ప్లాన్.

**ఉదయం 8 గంటలకే డెడ్‌లైన్ ప్లాన్:**

మెటా ఈ లేఆఫ్ ప్రక్రియను ఉదయం 8 గంటలకే ప్రారంభించడం వెనుక ఒక పక్కా స్కెచ్ ఉంది. ఉద్యోగి ఆఫీస్‌కు బయలుదేరే ముందే లేదా ల్యాప్‌టాప్ ఆన్ చేసే టైమ్‌లోనే ఈ మెసేజ్ వెళ్తుంది. ప్రపంచవ్యాప్తంగా వేర్వేరు దేశాల వాళ్ళ టైం ప్రకారం, ఆయా దేశాల్లో ఉదయం కాగానే ఈ లేఆఫ్ ప్రక్రియను పూర్తి చేసేలా సాఫ్ట్‌వేర్ ఆటోమేషన్‌ను సెట్ చేశారు. దీనివల్ల ఉద్యోగి ఆఫీస్ లోపలికి అడుగు పెట్టకుండానే ఇంట్లోనే జాబ్ పోయిందని తెలుస్తుంది.

**ఏఐ మాయ:**

ఈ 7000 మంది తొలగింపునకు ప్రధాన కారణం కంపెనీ నష్టాల్లో ఉండటం కాదు. మెటా సంస్థ పూర్తిగా 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' వైపు అడుగులు వేస్తుండటమే దీనికి అసలు కారణం. ఇక మానవ వనరుల అవసరం లేకుండా, ఏఐ టూల్స్ ద్వారానే చాలా పనులు పూర్తి చేసుకోవచ్చనే నమ్మకానికి మెటా వచ్చేసింది. రాబోయే రోజుల్లో మిగతా గ్లోబల్ కంపెనీలు కూడా ఇదే బాటలో నడవబోతున్నాయనే దానికి ఇదొక బలమైన హెచ్చరిక లాంటిది.

**ఉద్యోగుల్లో కొత్తగా 'ఔఖీస ఫోబియా':**

ఈ సంఘటన తర్వాత ఐటీ రంగంలో ఒక కొత్త భయం పట్టుకుంది. సాధారణంగా కంపెనీల నుంచి వచ్చే 'వర్క్ ఫ్రమ్ హోమ్' ఈమెయిల్స్ చూస్తే ఇకపై ఉద్యోగులు సంతోషపడటం మానేస్తున్నారు. ఇక నా ఉద్యోగం ఊడిపోవడానికి ఇదొక ముందస్తు హెచ్చరికా? అని సాఫ్ట్‌వేర్ బాబులు వణికిపోయే పరిస్థితి వచ్చింది. డబ్ల్యూఎఫ్హెచ్ అంటే హ్యాపీ అనే రోజులు పోయి, అదొక డేంజర్ బెల్ లాగా ఉద్యోగస్తులకు మారిపోయింది. ఇక టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ మానవ వనరుల భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. ఒకప్పుడు లగ్జరీగా భావించిన వర్క్ ఫ్రమ్ హోమ్ ఆప్షన్, ఇప్పుడు ఉద్యోగులను ఆఫీసుకు రాకుండా నిరోధించే ఒక సాకుగా మారిపోవడం బాధాకరం. ఇక మెటా తెచ్చిన ఈ సరికొత్త ట్రెండ్ చూస్తుంటే.. భవిష్యత్తులో ఐటీ ఉద్యోగులు తమ జాబ్ సెక్యూరిటీ కోసం ఎన్ని సవాళ్లు ఎదురుకోవాలో అని టెన్షన్ పడుతున్నారు.

# పాకిస్తాన్ ఇక చుచ్చు పోసుకోవాల్సింది.. భారత అమ్ములపొదిలే భీకర అస్త్రాలు.. సక్సెస్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఒకప్పుడు రక్షణ అవసరాల కోసం విదేశాల వైపు చూసిన భారతదేశం.. నేడు స్వదేశీ సాంకేతికతతో ప్రపంచ దేశాలు అసూయపడే స్థాయికి చేరింది. హైపర్‌సోనిక్ క్షిపణుల గర్జనలు.. స్టెల్త్ ఫైటర్ జెట్ల విన్యాసాలు, అణుశక్తి సామర్థ్యం.. వెరసి 'ఆత్మనిర్భర భారత్' ప్రపంచానికి సరికొత్త రక్షణ పాఠాలు నేర్పుతోంది.

**ఆయుధాల కథ కాదు.. భారత యువత కలల గాథ!**

ఇది కేవలం యుద్ధ విమానాలు, క్షిపణుల గురించిన ముచ్చట కాదు. దేశ రక్షణ కోసం రాత్రింబవళ్లు ల్యాబ్‌లలో శ్రమిస్తున్న వేలాది మంది యువ శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, పరిశోధకుల అంకితభావానికి నిదర్శనం. "ఆత్మనిర్భర భారత్" అనేది ఇప్పుడు కేవలం ఒక నినాదం కాదు.. అది ప్రపంచం మోకరిల్లే ఒక తిరుగులేని శక్తి!

**భవిష్యత్ యుద్ధాలకు భారత్ వ్యూహాత్మక సన్నద్ధత**

భారత రక్షణ పరిశోధన సంస్థలు భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు అమ్ములపొదిలో అత్యాధునిక అస్త్రాలను సిద్ధం చేస్తున్నాయి. బ్రహ్మోస్-II హైపర్‌సోనిక్ క్షిపణి ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్షిపణుల్లో ఒకటిగా నిలవబోతోంది. మాక్-8 ధ్వని కంటే 8 రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణించే ఈ క్షిపణి శత్రువుల రాడార్లకు అందకుండా లక్ష్యాన్ని తుత్తునియలు చేస్తుంది. ఏఎంసీఏ ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్. శత్రువుల గుండెల్లో నిద్రపోతూ, వారి రాడార్ నెట్‌వర్క్‌ను సైతం బురిడీ కొట్టించగల అద్భుత సామర్థ్యం దీని సొంతం. అగ్ని-IIఈ ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి 10,000 కిలోమీటర్లకు పైగా దూరంలో ఉన్న లక్ష్యాలను ఖచ్చితత్వంతో ఛేదించగల ఈ క్షిపణి, భారత్‌ను గ్లోబల్ సూపర్ పవర్స్ సరసన నిలబెట్టింది.

**ఆంధ్రప్రదేశ్‌లో వెలిగిన భారత ప్రతిభ.. కర్నూలు ప్రయోగం సక్సెస్!**

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు సమీపంలో డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్.డీఓ) నిర్వహించిన యూఎల్.పీజీఎం-వీ3 క్షిపణి ప్రయోగం దేశ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. గాల్లో నుంచి గాల్లోకి, అలాగే గాల్లో నుంచి నేలపైకి ఏకకాలంలో లక్ష్యాలను ఛేదించగల ఈ మిస్సైల్‌ను పూర్తి స్వదేశీ సాంకేతికతతో రూపొందించారు. ఈ అద్భుత విజయానికి హైదరాబాద్‌లోని రీసెర్చ్ సెంటర్ ఇమారత్ (ఆర్సీఐ), డీఆర్డీఎల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు వెన్నుముకగా నిలిచాయి. ప్రభుత్వ పరిశోధనా సంస్థలతో పాటు దేశీయ స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈ పరిశ్రమలు కలిసి పనిచేయడం "మేక్ ఇన్ ఇండియా" సాధించిన అసలైన విజయం.

**నవభారత యువతకు ఇది గొప్ప సందేశం**

ఒకప్పుడు సాంకేతికత కోసం ఇతర దేశాలపై ఆధారపడిన మనం.. నేడు ప్రపంచ దేశాలకే టెక్నాలజీని ఎగుమతి చేసే స్థాయికి ఎదిగాం. ఈ మార్పు వెనుక ఉన్న అసలు సిసలైన బలం మన యువత. దేశం కోసం కలలు కనడం.. వాటిని నిజం చేయడం.. ఇదే నేటి భారత శాస్త్రవేత్తలు అందిస్తున్న సందేశం. నేడు కాలేజీ ల్యాబ్‌లో ఒక విద్యార్థి చేస్తున్న చిన్న ప్రయోగమే.. రేపు దేశ భద్రతను కాపాడే ఒక అజేయమైన కవచంగా మారవచ్చు! మన శత్రుదేశం పాకిస్తాన్ మన ఈ అత్యాధునిక ఆయుధాలు చూసి చుచ్చుపోసుకోవాల్సిందే..

**"ఆత్మనిర్భర భారత్"కు సరికొత్త అర్థం**

రక్షణ రంగంలో భారత్ సాధిస్తున్న ఈ పురోగతి కేవలం సైనిక బలానికి మాత్రమే పరిమితం కాలేదు. ఇది దేశ ఆర్థిక స్వావలంబనకు, సాంకేతిక స్వేచ్ఛకు, 140 కోట్ల మంది భారతీయుల ఆత్మవిశ్వాసానికి ప్రతీక. కాలం మారుతోంది.. ప్రపంచం మారుతోంది.. ఆ మార్పుతో పాటు "మన దేశం ఏదైనా చేయగలదు" అనే దృఢమైన నమ్మకం ప్రతి భారతీయుడి గుండెల్లో ప్రతిధ్వనిస్తోంది!

## కిడ్నీ వ్యాధులు ఉన్న వారు ఏ పండ్లను తినాలి..

# వేటిని తినకూడదు..?

కిడ్నీ సమస్యలతో బాధపడే వారు ఆహారం తీసుకునే విషయంలో జాగ్రత్త వహించడం చాలా అవసరం. అయితే ఆహారంపై అవగాహన లేకపోవడంతో చాలా మంది అనేక పదార్థాలకు దూరంగా ఉంటున్నారు. ఇలా దూరంగా ఉంచే వాటిల్లో పండ్లు కూడా ఒకటి. కానీ కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు పండ్లు పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఏ పండ్లు ఎంత మోతాదులో తీసుకోవాలి అన్న విషయంలో జాగ్రత్త అవసరమని సూచిస్తున్నారు. ముఖ్యంగా శరీరంలో పొటాషియం స్థాయిలు, కిడ్నీ పనితీరు ఆధారంగా పండ్ల ఎంపిక ఉండాలి. సరైన పండ్లను మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. తప్పుగా ఎంపిక చేసుకుంటే హైపర్‌కలేమియా వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది.

**వేటిని తగ్గించాలి, వేటిని తినాలి..**

క్రానిక్ కిడ్నీ డిసీజ్ ప్రారంభ దశల్లో కిడ్నీలు సాధారణంగా పనిచేస్తుండటంతో ఎక్కువ రకాల పండ్లను మితంగా తీసుకోవచ్చు. కొన్ని అధ్యయనాల ప్రకారం పండ్లు, కూరగాయలు కిడ్నీ రోగుల్లో మూత్రంలో ఆల్బుమిన్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. దీంతో కిడ్నీ నష్టం వేగం తగ్గే అవకాశం ఉంటుంది. అయితే కిడ్నీ పనితీరు తగ్గే కొద్దీ పొటాషియం నియంత్రణ చాలా ముఖ్యమవుతుంది. స్టేజ్ 3, స్టేజ్ 4 కిడ్నీ వ్యాధుల్లో అధిక పొటాషియం ఉన్న పండ్లను పరిమితం చేయాలి. అరటి, మామిడి, నారింజ వంటి పండ్లలో పొటాషియం ఎక్కువగా ఉండటంతో వాటిని తగ్గించడం మంచిది. ఆపిల్, పైనాపిల్, జామ వంటి పండ్లు తక్కువ పొటాషియం కలిగి ఉండటంతో మితంగా తీసుకోవచ్చు. కిడ్నీ వ్యాధి తీవ్రమైన దశకు చేరినప్పుడు లేదా డయాలసిస్ తీసుకుంటున్నప్పుడు ఆహార నియంత్రణ మరింత అవసరమవుతుం ది. ఈ దశలో యాపిల్, బొప్పాయి, బెర్రీలు వంటి తక్కువ పొటాషియం ఉన్న పండ్లను మాత్రమే పరిమిత మోతాదులో తీసుకోవాలి. సాధారణంగా రోజుకు 100 గ్రాముల వరకు మాత్రమే పండ్లు తీసుకోవడం మంచిది.

**పండ్ల రసాలు అయితే..**

అలాగే పండ్లరసాల విషయంలో ప్రత్యేక జాగ్రత్త అవసరం. ఫ్రూట్ జ్యూసుల్లో పొటాషియం, చక్కెర మోతాదులు అధికంగా ఉండే అవకాశం ఉండటంతో వాటిని అధికంగా తీసుకోవడం మంచిది కాదు. తక్కువ పొటాషియం ఉన్న పండ్లను తీసుకున్నా మోతాదు ఎక్కువైతే సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పండ్లను కొలిచి తీసుకోవడం, ఒకేసారి అధికంగా తినకపోవడం అవసరం. మొత్తం ఆహారంలో పండ్ల మోతాదు సమతుల్యంగా ఉండేలా చూసుకోవాలి. కిడ్నీ రోగులకు పండ్ల ఎంపిక ఇతర ఆరోగ్య పరిస్థితులపై కూడా ఆధారపడి ఉంటుంది. మధుమేహం ఉన్నవారు చక్కెర స్థాయిలను దృష్టిలో ఉంచుకోవాలి. అలాగే శరీరంలో ద్రవాల సమతుల్యత, రక్తంలోని పొటాషియం స్థాయిలను కూడా పరిశీలించి ఆహారం నిర్ణయించుకోవాలి.

**ఆరోగ్యకరమైనవే అయినా అతిగా వద్దు..**

పండ్లు ఆరోగ్యకరమైనవే కాబట్టి ఎంతైనా తినొచ్చని భావించడం తప్పని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ప్యాకెట్ జ్యూసులు లేదా తాజా ఫ్రూట్ జ్యూసులను అధికంగా తీసుకోవడం ప్రమాదకరమవుతుంది. వైద్యులు సూచించిన డైట్ నియమాలను తప్పకుండా పాటించాలి. కిడ్నీ వ్యాధి ఉందంటే పండ్లను పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. సరైన ఎంపికతో మితంగా తీసుకుంటే అవి పోషకాహారంలో భాగంగా కొనసాగవచ్చు. వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులు, పరీక్షల ఫలితాల ఆధారంగా ఆహారాన్ని సర్దుబాటు చేసుకోవడం అత్యంత ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.



## మిక్స్‌డ్ వర్కవుట్లు మరింత మేలు



ఆరోగ్యంగా ఉండాలంటే కేవలం ఎంత వ్యాయామం చేశాం అన్నది కాదు.. ఎలాంటి వ్యాయామాలు చేశాం అన్నదీ ముఖ్యమే అని తాజా పరిశోధనలు చెబుతున్నాయి. రోజూ ఒకే వ్యాయామం చేస్తే సరిపోతుంది అనే అభిప్రాయాన్ని ఈ పరిశోధనలు తప్పుబడుతున్నాయి. శరీరాన్ని ఒకే విధంగా కాకుండా విభిన్నంగా కదిలించడం వల్ల గుండె నుంచి మెదడు వరకు అన్ని అవయవాలు చురుకుగా పనిచేస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ముఖ్యంగా మిక్స్‌డ్ వ్యాయామాలు చేసే వారిలో ఆయుష్షు పెరగడం, ఒత్తిడి తగ్గడం, ఇమ్యూనిటీ మెరుగుపడటం లాంటి ప్రయోజనాలు కనిపించాయని తాజా పరిశోధన ఒకటి వెల్లడించింది. హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ చేసిన ఈ పరిశోధనలో 1,11,000 మందికి పైగా వ్యక్తుల ఆరోగ్య, వ్యాయామ అలవాట్లను 30 సంవత్సరాలకు పైగా పరిశీలించారు. ఇందులో ఒకే రకమైన వ్యాయామం చేసే వారితో పోలిస్తే, విభిన్న రకాల వర్కవుట్లు చేసే వారిలో ముందస్తు మరణాల ప్రమాదం 19% వరకు తక్కువగా కనిపించింది. గుండె జబ్బుల వల్ల మరణాల ప్రమాదం 22% తగ్గింది. క్యాన్సర్ కారణంగా మరణించే ప్రమాదం 15% వరకు తక్కువగా కనిపించింది. ఒకే వ్యాయామాన్ని ప్రతిరోజూ చేయడం కాకుండా వివిధ రకాల శారీరక చలనాలను కలిపి చేయడమే మిక్స్‌డ్ ఎక్సర్‌సైజ్. ఉదాహరణకు... వాకింగ్, యోగా, స్ట్రెంగ్త్ ట్రెనింగ్, సైక్లింగ్, మెట్లు ఎక్కడం, గార్డెనింగ్, స్విమ్మింగ్, డ్యాన్స్ లాంటివి మార్చి మార్చి చేయడం వల్ల శరీరంలోని వేర్వేరు వ్యవస్థలు చురుకుగా పనిచేస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇందులో వేగమైన నడక (బ్రిస్క్ వాకింగ్), మెట్లు ఎక్కడం, టెన్నిస్ వంటి రాకెట్ ఆటలు, స్ట్రెంగ్త్ ట్రెనింగ్ చేసినవారిలో మరణాల ప్రమాదం గణనీయంగా తగ్గినట్లు గుర్తించారు. విభిన్నమైన వర్కవుట్లు ప్రయత్నించినవారు మంచి ఫలితాలు పొందవచ్చు అన్నమాట.

## అధిక బరువు.. మెదడుకు చేటు



ఊబకాయం అంటే ఇన్నాళ్లూ శారీరక సమస్యగానే భావించేవారు. కానీ, అధిక బరువు వల్ల మానసిక ఇబ్బందులు కూడా తలెత్తుతాయని పరిశోధకులు చెబుతున్నారు. పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వల్ల గుండె జబ్బులు, డయాబెటిస్ లాంటి వ్యాధులతోపాటు మెదడు ఆరోగ్యానికీ ముప్పేనని హెచ్చరిస్తున్నారు. ఇజ్రాయెల్‌లోని బెన్-గురియన్ యూనివర్సిటీ ఆఫ్ ది నెగెవ్ తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం.. అధిక బరువు వల్ల మెదడుకు కలిగే ముప్పును బయటపెట్టింది. ఊబకాయంతో ముడిపడి ఉన్న కొన్ని కొవ్వు అణువులు శరీర కణజాలాల నుంచి మెదడుకు చేరుతున్నాయట. అక్కడ మెదడు కణాల మధ్య సమాచార మార్పిడికి అంతరాయం కలిగించి.. డిమెన్షియా, అల్జీమర్స్ లాంటి సమస్యలకు కారణం అవుతున్నాయట. అల్జీమర్స్‌తో బాధపడుతున్న ఊబకాయుల ఎంఆర్ఐ రిపోర్టులను క్షుణ్నంగా పరిశీలించిన తర్వాత ఈ విషయాన్ని తేల్చినట్లు పరిశోధకులు వెల్లడించారు. పొట్ట భాగంలో అంతర్గత కొవ్వు పెరిగే కొద్దీ మెదడు పరిమాణం క్షీణిస్తుందని, మెదడు వృద్ధాప్యం వేగవంతం అవుతుందని వారు గుర్తించారు. ఫలితంగా, వారిలో జ్ఞాపకశక్తి తగ్గడం, ఇతర ఆలోచనాత్మక లోపాలు వచ్చే ప్రమాదం ఉంటుందని చెబుతున్నారు. అయితే, బరువు తగ్గడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చట. 'గ్రీన్ మెడిటరేనియన్ డైట్' లాంటి ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని పాటించడం ద్వారా మెదడు ఆరోగ్యం మళ్లీ మెరుగుపడుతుందని అంటున్నారు. పొట్ట దగ్గర కొవ్వును తగ్గించుకుంటే, మెదడు క్షీణత ప్రక్రియ కూడా మందగిస్తుందని చెబుతున్నారు.

## వీటి నుంచి ఉపశమనం



ఎండాకాలంలో బయటకు వెళ్లాలంటే భయపడిపోతున్నారు. మండుటెండల్లో వడదెబ్బ, డీహైడ్రేషన్ సర్వసాధారణం. దీనిని నివారించాలంటే శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడం మంచి మార్గం. ఒంట్లో వేడి పెరిగితే కనిపించే లక్షణాలు, శరీరం కూల్ అవ్వాలంటే పాటించాల్సిన చిట్కాలను తెలుసుకుందాం. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల మన శరీరం తన సహజసిద్ధమైన చల్లదనాన్ని కోల్పోతుంది. శరీర ఉష్ణోగ్రత పెరిగినప్పుడు కేవలం చెమట మాత్రమే కాకుండా ఇతర లక్షణాలు కనిపిస్తాయి. అధిక దాహం, నోరు ఎండిపోవడం, మూత్రం పసుపు రంగులోకి మారడం లేదా మంటగా అనిపించడం, తరచుగా తల తిరగడం, అలసట, కండరాల నొప్పులు, చర్మంపై వేడి కురుపులు లేదా దురద రావడం వంటి లక్షణాలతో బాధపడుతుంటారు. ఇలాంటి సందర్భంలోనే శరీరాన్ని చల్లబరుచుకోవడానికి కొన్ని మార్పులు తప్పనిసరి. వేసవిలో రోజుకు కనీసం 3- 4 లీటర్ల నీరు తాగాలి. బయటికి వెళ్లేటప్పుడు వెంట నీళ్ల బాటిల్ ఉంచుకోవడం అలవాటు చేసుకోవాలి. వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించడం వల్ల గాలి తగిలి చెమట త్వరగా ఆరిపోతుంది. మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల వరకు ఎండలో తిరగడం తగ్గించాలి. వీటితోపాటు ప్రకృతి అందించిన ఆహార పదార్థాలతో వేడిని సులభంగా తగ్గించవచ్చు. కొబ్బరి నీళ్లు, మజ్జిగ తాగడం వల్ల శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్స్ అందుతాయి. నీటిలో నానబెట్టిన సబ్జా గింజలు అత్యుత్తమ కూలెంట్‌గా పనిచేస్తాయి. పుచ్చకాయ, దోసకాయ, నిమ్మరసం తీసుకోవడం వల్ల తక్షణ ఉపశమనం లభిస్తుంది. అయితే చాలా చల్లగా ఉండే డ్రింక్స్ శరీరాన్ని త్వరగా చల్లబరుస్తాయని అనేకమంది అనుకుంటారు. అది కేవలం అపోహ మాత్రమే. అత్యంత చల్లని ఆహారాలు జీర్ణక్రియను ప్రభావితం చేసి, గొంతుకు చికాకు కలిగిస్తాయి. పప్పు, అన్నం, కూరగాయలు వంటి తేలికపాటి భోజనం చేయడం శరీరానికి మేలు చేస్తుంది. ఎకువగా వేయించిన, మసాలా ఆహారాలకు దూరంగా ఉండటం ఎంతో మంచిది. చివరిగా మీ శరీరం ఇచ్చే సంకేతాల్ని నిర్లక్ష్యం చేయకండి. తల తిరగడం, నీరసంతో పాటు అధిక వేడి వల్ల స్పృహ తప్పడం, విపరీతమైన వాంతులు అవుతుంటే ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. నిరంతరం అప్రమత్తంగా ఉండటం ద్వారా

# పాక్‌పై చారిత్రక సిరీస్ విజయం.. డబ్ల్యూటీసీ స్టాండింగ్స్‌లో భారత్‌ను దాటేసిన బంగ్లాదేశ్

- పాకిస్థాన్‌పై టెస్టు సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసి చరిత్ర సృష్టించిన బంగ్లా
- వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పట్టికలో భారత్‌ను అధిగమించి ఐదో స్థానానికి చేరిక
- ఆరో స్థానానికి పడిపోయిన టీమిండియా.. ఎనిమిదో స్థానంలోనే పాకిస్థాన్
- పాకిస్థాన్‌పై స్వదేశంలో బంగ్లాదేశ్‌కు ఇదే మొట్టమొదటి టెస్టు సిరీస్ విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో బంగ్లాదేశ్ అద్భుత ప్రదర్శనతో చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. సిల్హెట్ వేదికగా జరిగిన రెండో టెస్టులో 78 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించి, రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ విజయంతో ఐసీసీ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2027 స్టాండింగ్స్‌లో బంగ్లాదేశ్ అనూహ్యంగా భారత్‌ను వెనక్కి నెట్టి ఐదో స్థానానికి ఎగబాకింది.

ఈ గెలుపుతో బంగ్లాదేశ్ విన్-లాస్ పర్సంటేజ్ 58.33 శాతానికి చేరుకుంది. దీంతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. మరోవైపు ఇప్పటివరకు 9 టెస్టులాడి 4 విజయాలు, 4 ఓటములు, ఒక డ్రాతో 48.15 శాతం పాయింట్లతో ఉన్న టీమిండియా ఆరో స్థానానికి పడిపోయింది. ఈ సిరీస్‌లో ఓటమితో పాకిస్థాన్ ఎనిమిదో స్థానంలోనే కొనసాగుతోంది. ఈ ఏడాది భారత్ ఇప్పటివరకు ఒక్క టెస్టు మ్యాచ్ కూడా ఆడలేదు. త్వరలో ఆఫ్ఘనిస్థాన్‌తో ఒక టెస్టు ఆడనున్నా, అది డబ్ల్యూటీసీ సైకిల్‌లో భాగం కాదు.

ఇవాళ మ్యాచ్ చివరి రోజు ఆట ప్రారంభమైన కొద్దిసేపటికే బంగ్లాదేశ్ బౌలర్లు పాకిస్థాన్ ఇన్నింగ్స్‌కు ముగింపు పలికారు. 437 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఓవర్‌నైట్ స్కోరు 316/7తో ఐదో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన పాకిస్థాన్, మరో 42 పరుగులు మాత్రమే జోడించి 358 పరుగులకు ఆలౌటైంది. వికెట్ కీపర్ బ్యాటర్ మహమ్మద్ రిజ్వాన్ (94) చివరి వరకు పోరాడినప్పటికీ, సెంచరీకి కేవలం ఆరు పరుగుల దూరంలో ఔటయ్యాడు. రిజ్వాన్ ఔటైన తర్వాత పాక్ ఇన్నింగ్స్ కుప్పకూలింది.

ఈ మ్యాచ్‌లో బంగ్లా స్పిన్నర్ తైజుల్ ఇస్లామ్ 6 వికెట్లతో పాక్ పతనాన్ని శాసించాడు. చివరి రోజు రెండు కీలక వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా ప్రమాదకరంగా మారుతున్న రిజ్వాన్‌ను షోరిఫుల్ ఇస్లామ్ ఔట్ చేయడంతో బంగ్లా విజయం ఖాయమైంది. పాకిస్థాన్‌పై స్వదేశంలో బంగ్లాదేశ్‌కు ఇదే మొట్టమొదటి టెస్టు సిరీస్ విజయం కావడం విశేషం. 2024లో పాకిస్థాన్ గడ్డపై 2-0తో సిరీస్ గెలిచిన బంగ్లా, ఇప్పుడు స్వదేశంలోనూ అదే ఫలితాన్ని పునరావృతం చేసింది.

# భారత టీ20 కెప్టెన్ రేసులో శ్రేయస్ అయ్యర్: రికీ పాంటింగ్

- మైదానంలో, వెలుపల అయ్యర్ ఎంతో మెరుగయ్యాడు
- అయ్యర్ ఆటతీరులో ఎంతో పరిణతి కనిపిస్తోంది
- సుదీర్ఘ టోర్నమెంట్‌లో ఫామ్ హెచ్చుతగ్గులు సహజం
- చివరి మ్యాచ్‌లో అయ్యర్ ఫామ్‌లోకి వస్తాడని నమ్మకముంది
- భారత జట్టులో అయ్యర్ లేకపోవడంపై పాంటింగ్ ఆశ్చర్యం



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత టీ20 జట్టు తదుపరి కెప్టెన్ రేసుపై పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కేవలం జట్టులోకి పునరాగమనం చేయడమే కాకుండా.. సూర్యకుమార్ యాదవ్ తర్వాత భారత టీ20 జట్టుకు కెప్టెన్ అయ్యే అన్ని అర్హతలూ ఉన్నాయని పాంటింగ్ మద్దతు ప్రకటించాడు.

**రేసులో అయ్యర్**

భారత టీ20 కెప్టెన్సీ రేసులో శ్రేయస్ అయ్యర్ ముందున్నాడని రికీ పాంటింగ్ స్పష్టం చేశాడు. ఐపీఎల్ టోర్నీ ప్రారంభంలో అయ్యర్ ఎంతటి నాణ్యమైన ఆటగాడో అందరం చూశామని గుర్తు చేశారు. ప్రస్తుతం మైదానం, వెలుపలా అతడు ఉన్న స్థితిని బట్టి చూస్తే కెప్టెన్సీకి సరైన ఎంపికగా కనిపిస్తున్నాడని అభిప్రాయపడ్డాడు.

**ఆటలో పరిణతి**

అయ్యర్ తన కెరీర్‌లో మునుపెన్నడూ లేనంత పరిణతి చెందిన ఆటగాడిగా మారాడని పాంటింగ్ కొనియాడాడు. ప్రస్తుతం అతడు తన ఆటపై పూర్తి నియంత్రణతో ఉన్నాడని చెప్పాడు. ఐపీఎల్ లాంటి సుదీర్ఘమైన లీగ్‌లో 14 మ్యాచ్‌ల పాటు ఒకే రకమైన స్థిరత్వాన్ని కొనసాగించడం ఎవరికైనా కష్టమేనని, వ్యక్తిగతంగానూ, జట్టుగానూ హెచ్చుతగ్గులు రావడం సహజమేనని అయ్యర్ ఇటీవలి పేలవ ఫామ్‌ను సమర్థించాడు.

**తిరిగి పుంజుకుంటాడు**

పంజాబ్ కింగ్స్ వరుస ఓటములతో ఇబ్బంది పడుతున్నప్పటికీ.. లక్నోతో జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో అయ్యర్ కచ్చితంగా పుంజుకుంటాడని పాంటింగ్ ధీమా వ్యక్తం చేశాడు. ఆఖరి మ్యాచ్‌లో అయ్యర్ నిలబడి భారీ స్కోరు సాధిస్తే.. జట్టు విజయం సాధించే అవకాశాలు మెరుగవుతాయన్నాడు. అయ్యర్ కెప్టెన్సీ శైలి కూడా ఈ సీజన్‌లో ఎంతో అద్భుతంగా ఉందని ప్రశంసించాడు.

**సెలక్టర్ల నిర్ణయంపై ఆశ్చర్యం**

గత కొన్నేళ్లుగా టీమ్ఇండియా ఎంపికలో శ్రేయస్ అయ్యర్ పేరు లేకపోవడం తనను ఎప్పుడూ ఆశ్చర్యానికి గురిచేస్తూనే ఉందని పాంటింగ్ ఓపెన్‌గా చెప్పాడు. ఈ ఐపీఎల్ ప్రదర్శన తర్వాత సెలక్టర్లు కచ్చితంగా అయ్యర్ పేరును పరిగణనలోకి తీసుకుంటారని భావిస్తున్నట్లు తెలిపాడు. కేవలం జట్టులోకి తీసుకోవడమే కాకుండా.. అతని పేరు పక్కన కెప్టెన్సీ ట్యాగ్ పెట్టడంపై కూడా ఆలోచన చేస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నాడు.

**కెప్టెన్సీకి సరైన సమయం**

భారత జట్టులోకి అంత తేలిగ్గా రీ-ఎంట్రీ ఇవ్వలేమని, భారీగా పరుగులు సాధిస్తేనే అది సాధ్యమవుతుందని పాంటింగ్ అంగీకరించాడు. అయితే అయ్యర్ ప్రస్తుతం తన వయసు, ఆట పరంగా కెరీర్‌లోనే అత్యుత్తమ దశలో ఉన్నాడని విశ్లేషించాడు. ఒకవేళ భారత టీ20 కెప్టెన్సీ బాధ్యతలు అయ్యర్‌ను వరిస్తే.. అతడు ఆ అవకాశాన్ని వంద శాతం సద్వినియోగం చేసుకుంటాడని పాంటింగ్ ధీమా వ్యక్తం చేశాడు.

# సూర్యవంశీపై లక్నో ఓనర్ గోయెంకా ప్రశంసలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ ప్లే ఆఫ్ రేసులో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ జట్టుకు చెందిన 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ కేవలం 38 బంతుల్లో 10 సిక్సర్లు, 7 ఫోర్లతో 93 పరుగులు చేసి జట్టును గెలిపించాడు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌కు ముగ్ధుడైన లక్నో ఫ్రాంచైజీ అధినేత సంజీవ్ గోయెంకా... స్టేడియం స్టాండ్స్‌లో స్వయంగా నిలబడి చప్పట్లతో వైభవ్‌కు అభినందనలు తెలిపారు. అంతేకాకుండా, మ్యాచ్ ముగిసిన తర్వాత మైదానంలో ఈ యువ ఆటగాడితో ఆయన ప్రత్యేకంగా ముచ్చటించారు."ఈ ప్రపంచం ఇప్పటికే అతనిలోని ప్రతిభను చూసింది.. ఈ దేశం అతనిలో గొప్ప భవిష్యత్తును చూస్తోంది.. అతని భుజాలపై ఉన్న బాధ్యతను మోయగల సమర్థత అతనికి ఉంది" అంటూ సంజీవ్ గోయెంకా ఎక్స్ వేదికగా కొనియాడారు. మ్యాచ్ అనంతరం వైభవ్‌తో గోయెంకా మాట్లాడిన దృశ్యాలను చూసి, సునీల్ గవాస్కర్ వంటి కామెంటేటర్లు సరదాగా 'గోయెంకా త్వరలోనే వైభవ్ కోసం వేలంలో భారీగా బిడ్ వేయబోతున్నారు' అని వ్యాఖ్యానించడం ఆసక్తికరంగా మారింది.



# 'జైలర్ 2' వాయిదాతో 'పెద్ది' రికార్డుల్ని ఇక ఆపేదెవరు?



జ్యోతి పూర్వాజ్ సొగసైన తెల్లని లేస్ లుక్‌లో స్టన్స్



బాక్సాఫీస్ రేసులో కొన్నిసార్లు విడుదల తేదీ మారితే అది కొందరికి ఆయాచిత వరంగా మారుతుంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో సరిగ్గా ఇదే జరగబోతోంది. సూపర్ స్టార్ రజనీకాంత్ లీడ్ రోల్‌లో నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిన -జైలర్ 2- విడుదల తేదీ మారడం రామ్ చరణ్ -పెద్ది-కి ఆయాచితంగా కలిసి రానుంది. నిజానికి జైలర్ 2 చిత్రం జూన్ 12న విడుదల కావాల్సి ఉండగా.. తాజా సమాచారం ప్రకారం మేకర్స్ గణేష్ చతుర్థి పండుగ సెలవులను టార్గెట్ చేస్తూ సెప్టెంబర్ 11కి వాయిదా వేశారు. సన్ పిక్చర్స్ సంస్థ పక్కా బిజినెస్ స్ట్రాటజీతో పాన్-ఇండియా మార్కెట్‌ను కొల్లగొట్టేందుకు తీసుకున్న ఈ నిర్ణయం.. టాలీవుడ్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న -పెద్ది- చిత్రానికి ఒక ఊహించని మెగా అడ్వాంటేజ్‌గా మారబోతోంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా అత్యంత భారీ స్థాయిలో విడుదల కానున్న -పెద్ది- చిత్ర బృందానికి ఇది నిజంగా ఒక గొప్ప శుభవార్త అనే చెప్పాలి. ఎందుకంటే జూన్ 12న రావాల్సిన -జైలర్ 2- వాయిదా పడటంతో -పెద్ది- చిత్రానికి మొదటి వారం ముగిసిన తర్వాత కూడా రజనీకాంత్ లాంటి పెద్ద హీరోతో థియేటర్ల షేరింగ్ ముప్పు ఉండదు. పెద్దిని -ఉప్పెన- దర్శకుడు బుచ్చిబాబు సనా సరికొత్త -రా అండ్ రస్టిక్-యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా అద్భుతంగా తీర్చిదిద్దారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌తో అంచనాలు స్కై హైకి చేరగా.. తమిళనాడులో రజనీకాంత్ సినిమా రేసులో లేకపోవడం వల్ల చెన్నై వసూళ్లతో పాటు తంబీల రాష్ట్రంలో -పెద్ది- భారీగా కలెక్షన్స్ కొల్లగొట్టేందుకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ భారీ వాయిదా వల్ల -పెద్ది- చిత్రానికి జూన్ నెల అంతా బాక్సాఫీస్ వద్ద జీరో పోటీ వాతావరణం లభించనుంది. జూన్ చివరి వారంలో -మా ఇంటి బంగారం-, -లెనిన్- వంటి చిత్రాలు విడుదలకు సిద్ధమవుతున్నా.. ఇండస్ట్రీ క్రేజ్ పరంగా గానీ, థియేటర్ల లభ్యత పరంగా గానీ అవి రామ్ చరణ్ రేంజ్‌కు పోటీగా నిలబడలేవని ట్రేడ్ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. దీనివల్ల జూన్ నెల మొత్తం థియేటర్లలో చరణ్ వసూళ్ల కుమ్ముడు షురూ అయినట్టేనని విశ్లేషిస్తున్నారు. సోలో రన్‌లో లాంగ్ వీకెండ్స్ దొరకడం వల్ల ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. మరోవైపు సెప్టెంబర్ 11న విడుదల కాబోతున్న -జైలర్ 2- చిత్రం కోసం సన్ పిక్చర్స్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకమైన వ్యూహాన్ని సిద్ధం చేసింది. సెప్టెంబర్ 14న వచ్చే వినాయక చవితి పండుగ సెలవులను ఉపయోగించుకుంటూ మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, గోవా వంటి ప్రధాన మార్కెట్లలో లాంగ్ హాలిడే వీకెండ్ అడ్వాంటేజ్ సాధించాలని మేకర్స్ భావిస్తున్నారు. ఈ సీక్వెల్‌లో సూపర్ స్టార్ రజనీకాంత్‌తో పాటు లోకనాయకుడు కమల్ హాసన్, కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, మాలీవుడ్ లెజెండ్ మోహన్‌లాల్, టాలీవుడ్ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ వంటి దక్షిణాది దిగ్గజాలు నటిస్తుండటంతో ఇండియన్ సినిమా హిస్టరీలోనే ఇదొక బిగ్గెస్ట్ క్రాస్‌ఓవర్ మూవీగా మారబోతోంది. వీరికి తోడు మిథున్ చక్రవర్తి, విద్యాబాలన్ లీడ్ కేమియోల్లో కనిపించనుండగా అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.ఏదేమైనా -జైలర్ 2- వాయిదా నిర్ణయం వల్ల అటు రజనీకాంత్ చిత్రానికి భారీ పండుగ సెలవుల అడ్వాంటేజ్ దక్కనుండగా.. ఇటు జూన్ నెలలో సోలోగా వస్తున్న రామ్ చరణ్ -పెద్ది-కి తొలి పది రోజుల పాటు బాక్సాఫీస్ వద్ద తిరుగులేని కలెక్షన్ల



జీ తెలుగు అప్సర అవార్డ్స్‌లో రెడ్ శారీ లుక్‌లో రాశి ఖన్నా స్టన్స్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965